# హనీమూన్

యర్రంశెట్టి శాయి

నేనూ, సారథీ డార్జిలింగ్ వెళ్లాలనుకున్నాం. అందుక్కారణం లేకపోలేదు. ఈ కరువు రోజుల్లో కారణం లేకుండా సర్దాగా డార్జిలింగ్ వెళ్ళాలనుకోడానికి మేమేం లక్షాధికారులం కాదు. మా ఇద్దరికీ ఓ సంవత్సరం తేడాలో పెళ్ళిళ్ళయినాయి. మన దేశంలో ఓ సగటు మొగాడు పెళ్ళాన్ని వరాలు కోరుకోమని అడిగేది ఒక్క పెళ్ళినాటి రాత్రే.

ఆ తరువాత వరాలు కోరాలనే కోరిక ఆవిడకూ, కోరుకోమని అడిగే ధైర్యం మొగాడికీ గ్యారంటీగా ఉండవు. మేమిద్దరం బుద్ధిగడ్డి తిని మా పెళ్ళినాటి రాత్రి భార్యతో డార్జిలింగ్‌కు హనీమూన్ వెడదామని ప్రామిస్ చేశాము అలా చేసేప్పుడు ఈ భార్యామణులు అలాగే గుర్తుంచేసుకొని యిరవైనాలుగ్గంటలూ దాన్ని గురించే గొణుగుతుంటారనుకో లేదు.... అలా పెళ్ళాలకి వరాలిచ్చేయడం ఎంత తప్పో, కమిట్ అయిపోయాగ్గాని మాకు తెలిసొచ్చావలేదు. ఇక చేసేది లేక మాకున్న సంపదలనన్నిటినీ సమీకరించి డార్జిలింగ్ వెళ్ళడానికి నిర్ణయించుకొన్నాం. ఇద్దరివీ ప్రక్క-ప్రక్క యిళ్ళే కాబట్టి ఆదివారం నాడు చర్చలకు మా యింటి వసారాలో సమావేశమయ్యాం.

"ఈ విషయమంతా చూడ్డానికి ఓ కమిటీ వేయండి! గోంగూర ఫలానా సంవత్సరం ఎందుకు ఎక్కువ పండలేదు అన్న విషయానికి కూడా కమిటీ వేస్తున్నారు కదా!" అంది మా ఆవిడ లోపల్నుంచి.

---

పెద్దకథ

---

వాళ్ళన్నయ్య రెండుసార్లు మునిసిపల్ కౌన్సిలరుగా పోటీ చేసి ఓడిపోయాడు. అంచేత రాజకీయాలు తనకు బాగా తెలుసని దాని నమ్మకం. సుమారుగా మేము పెళ్లాలతో డార్జిలింగ్ వెళ్ళి రావడానికి ఎంత



ఖర్చవుతుందో లెఖలు వేయసాగాం నలుగురికీ రైలు ఛార్జీలు అన్నాడు సారధి. 'ఎంత' అనడిగాను.

"ఒకరి కెంతవుద్దో - దాన్ని నాలుగు పెట్టి హెచ్చవేస్తే సరి!" అన్నాడు వాడు. నిజమేననిపించింది గానీ తీరా కాగితంమీద వ్రాయబోయేసరికి అసలు ఒకరికే ఛార్జి ఎంతవుతుందో తెలీలేదు.

'రైల్వే ఎంక్వయిరీస్'కి ఫోన్ చేసి కనుక్కొందామన్నాడు వాడు. ఫోను మా ఇద్దరి యిళ్ళల్లోనూ లేదు. ఎదుటి ప్లీడర్ గారింట్లో ఉంది. ఇద్దరం ఆయనింటి కెళ్ళాం. ప్లీడర్‌గారు వసారాలో కూర్చొని పేపర్ చదువుకొంటున్నారు.

''రండి-రండి!'' అన్నాడు మమ్మల్ని చూస్తూ.

నాకు భయం వేసింది. బ్రహ్మ ఓ

జలగని సృష్టిస్తూ, ఆఖరి క్షణంలో మనసు మార్చేసుకొని మనిషిగా సృష్టించాడనీ. ఆ మనిషే ప్లీడరుగారనీ మా ఊళ్ళో అందరికీ నమ్మకం. ఏ రోజు కారోజు దేశంలోని తాజా విషయాలన్నీ కనబడ్డ ప్రతి వాడికీ చదివి వినిపించి, విమర్శిస్తే గాని ఆయనకు ఆకలి తీరినట్లుండదు.

ఆ రోజు ఆయన ఆకలికి మేము ఫలహారమవక తప్పలేదు. అరగంట తర్వాత "ఫోను చేయాలండీ!...." అంటూ నసిగాను.

"ఓ యస్! చేసుకోండి!"

ఆయన ప్రక్కనే ఉన్న ఫోన్ ఎత్తి రైల్వే ఎంక్వయిరీస్‌కి డయల్ చేశాను.

"హలో!" అంది ఓ అందమయిన అమ్మాయి గొంతు.

'హలో!' నేనూ అనేశాను. రైల్వే ఎంక్వయిరీస్‌లో ఎప్పుడూ ఓ కర్ణ కఠోరమయిన మగ గొంతు మాట్లాడుతూండేది. ఈసారి అమ్మాయి మాట్లాడేసరికి ఖంగు తిన్నాను.

"న....న....న...." అంటూ తడబడ్డాను.

"ఓ! సరనా కావాలా? ఆమె మీ ఫోన్ కోసమే ఎదురు చూస్తోంది....ఏయ్ సరనా! ఫోన్!" అంటూ అరచిందా పిల్ల.

నేను గాభరా పడిపోయి 'హలో.... హలో...' అంటూ అరచానుగాని ఫోన్ క్రింద పెట్టి ఆమె వెళ్ళిపోయింది. మరు క్షణంలో 'సరనా' అనుకొంటాను ఫోన్ తీసుకొంది

"హలో!" అంది-యింకా తియ్యగా ఉందీ గొంతు.

"సారీ! నేను మీరు ఎదురు చూస్తున్న మనిషిని కాదు ..."

"జోక్ చెయ్యకు రాజ్! త్వరగా రా! ఎనిమిదింటికి ఫోన్ చేస్తానన్న వాడివి...."

"నేను చెప్పేది వినండి! ప్లీజ్! నాకు రైల్వే ఎంక్వయిరీస్ కావాలి! మీరు మాట్లాడేది అక్కడి నుంచేనా?"

"ఇది వర్కింగ్ ఉమెన్ హాస్టల్...." కొద్ది క్షణాల తర్వాత అందామె.

"రాంగ్ నంబర్!" అంటూ ఫోన్ దించేశాను.


ఈసారి డైరక్టరీ తీసుకొని ఆ నంబరు ముందుంచుకొని జాగ్రత్తగా డయల్ చేశాను.

"గుడ్‌మార్నింగ్! రైల్వే ఎంక్వయిరీస్!" అన్నాడొకతను

"మన దేశానికీ బంగ్లాదేశ్ రెఫ్యూజీల బెడద ఎలా తప్పుతుందీ?" ప్లీడరుగారు పేపరు వంక చూస్తూ గట్టిగా అరచారు.

"ఏమిటీ?" అన్నాడు ఎంక్వయిరీస్ క్లర్కు కోపంగా.

"అబ్బే. మిమ్మల్ని కాదండీ! మా




ర రుగారేదో అంటూం . చూ....మీ ఫోనులో వినిపించింది। సారీ।"

"ఓ। అదా। ఫరవాలేదు లెండి। ఇటువంటి పొరపాట్లెవరికయినా జరుగుతూనే ఉంటాయి ..."

"థాంక్యూ వెరీమచ్।" అన్నాను మర్యాద కోసం.

"దట్సాల్ రైట్।" అంటూ అలవాటు చొప్పున ఫోను దించేశాడతను.

ఫోను క్రింద పెట్టాగ్గానీ నాకు గుర్తు రాలేదు. నేనడగాల్సింది అడగనే లేదని.

మళ్ళీ ప్లీడరుగారి ఫోను వాడటం ఏమంత బాగుండేటట్లు కనిపించలేదు....

అందుకని ఆయనకో 'థాంక్స్' చెప్పేసి బయటికొచ్చాను. వెనుకే సారధి కూడా వచ్చేశాడు.

"ఆ ప్లీడర్ గొడవ మూలాన అడగటం పడనే లేదన్నాను.

"ఏడ్చినట్లుంది!" అన్నాడు విసుగ్గా.

"మరే।" అన్నాను.

"ఇరానీ హోటల్నుంచి చేద్దాం పద. ఈ సారి నేనే మాట్లాడతానుండు।" అన్నాడు వాడు.

ఇద్దరం ప్రక్క సందులోని ఇరానీ హోటల్‌కు వెళ్ళాం.

సర్వర్ వేడి సమోసా తెచ్చి అప్పుడే గ్లాస్ షెల్ఫ్‌లో ఉంచుతున్నాడు

నాకు నోరూరింది.

"సరే; నువ్ ఫోన్ చేసిరావా; నే నా టేబుల్ దగ్గర సమోసాలు తింటూం టాను;" అన్నాను.

అందుకు సారథి ససేమిరా వప్పుకో లేదు. సమోసాలు ఇద్దరం తిన్న తరువాతే ఫోన్ చేయ్యవచ్చు. ఇప్పుడేం మునిగి పోలేదన్నాడు ఇద్దరం చెరో నాలుగు సమోసాలూ తినేశాం. సర్వర్ వన్ బై టూ టీ కూడా తెచ్చి మా ముందుంచాడు.

"వీడికెలా తెలుసు మనం ఒన్ బై టూ త్రాగుతామనీ;" అన్నాడు సారథి అనుమానంగా.

"ఈ హోటల్‌కొచ్చే వాళ్ళందరూ అలాగే త్రాగుతారండీ;"అన్నాడు సర్వరు ఆ మాట వినేసి.

"ఓవేళ ఒక్కడే వస్తే;"

"మరో ఒంటరి కస్టమర్ వచ్చేవరకూ 'టీ' త్రాగరండీ;"

టీ త్రాగింతర్వాత నేనే ఫోన్‌చేశాను.

కాషియర్ దగ్గర రికార్డులు చాలా గొడవగా మ్రోగుతున్నాయి,

"రైల్వే ఎంక్వయిరీస్;"

"హల్లో; చేతిలో చెయ్యేసి చెప్పు బావా-ఇక్కడి నుంచి డార్జిలింగ్‌కి - ఉల్లి పాయ ఆమ్లెట్ ఒకటీ...."

"ఏమిటయ్యా గొడవా; ..."

"కోప్పడకండి; నేను హోటల్లో నుంచుని మాట్లాడుతున్నాను. అందుకని డిస్టర్బెన్స్‌గా ఉంది. బోర్న్‌విటా ఒకటీ-ఇక్కడి నుంచి డార్జిలింగ్‌కి ఛార్జి ఎంత-ఎందుకో మరి తెలియాదాయె - రేయి మాత్రం గడచిపోయే ..."

"సుమారు యాభై రూపాయలు...."

"థాంక్యూ; ఇరవై పైసలూ-"

"మెన్షన్‌నాట్;"

బిల్లు ఇచ్చేసి ఇద్దరం బయటికొచ్చాం

మళ్ళీ మా వసారాలో చేరుకొని లెక్కలు ప్రారంభించాం.

ఛార్జీలు నలుగురికీ ప్లస్ సారథి వాళ్ళ బాబిగాడికీ కలిపి అయిదొందలు. మిగతా ఖర్చులకు అయిదొందలు.

ఎందుకేనా మంచిది దగ్గరో వెయ్యి రూపాయిలుంటే మంచిదన్నాడు సారథి.

"మన దగ్గర అసలు ఎంత ఉందో ముందు చూద్దాం; దాన్నిబట్టి ఇంకెంత కావాలో అంచనా వేయవచ్చు. తర్వాత అది సంపాదించే మార్గాలు వెదుకుదాం;" అన్నాను.

సరేనన్నాడు. ఇద్దరం బాంక్ సేవింగ్స్ పుస్తకాలు తీసుకొచ్చి చూశాం.

నా పుస్తకంలో అయిదు రూపాయలు బాలెన్స్ మాత్రం ఉంది. ఎకౌంట్ మూసివేయకుండా ఉంచటానికి అది అవసరం. సారధి పుస్తకంలో పదకొండు రూపాయల చిల్లర ఉంది.

"మన పత్నీ రత్నాలు ఏమయినా దాచారేమో అడుగుదాం!" అన్నాను. ఓసారి మా ఆఫీసులో పనిచేసే నరసింహారావుకి వాళ్ళావిడ తను దాచుకొన్న డబ్బు రెండువేల రూపాయలు అప్పుగా ఇచ్చిందట.

"అడిగితే లాభంలేదు. వాళ్ళకు తెలీకుండా వాళ్ళ పెట్టెలు సోదా చేద్దాం!" అన్నాడు వాడు.

మా ఆవిడ వంటింట్లో ఉండగా గది తలుపు గడపెట్టి ఇద్దరం దాని పెట్టంతా వెతికాం. సెంటు వాసన ఘుమఘుమలాడుతోంది గాని దమ్మిడీ దొరంలేదు. సబ్బు పెట్టె వెతుకుతోంటే ఓతేలు పిల్ల మెల్లగా నావేలు నొక్కేసింది.

"అమ్మో!" అంటూ ఎగిరిపడ్డాను. సారధి ఖంగారుగా బయటకు పరిగెత్తి "ఏమిట్రా?" అంటూ అక్కడే నుంచొని అరచాడు. (సశేషం)


## మిక్కిలి ఉపయోగకరమయిన పుస్తకములు

30 రోజులలో తమిళ భాష వెల 2-90

30 రోజులలో హిందీ భాష వెల 2-90

30 రోజులలో ఆంగ్ల భాష వెల 3-75

ట్రాన్సిస్టర్ రేడియో వెల 3-50

ట్రాన్సిస్టర్ రిపేరింగ్ వెల 3-50

రేడియో మెకానిజం వెల 7-50

తెలుగు మూలముగా ఇతర భాషలను (హిందీ, తమిళము, ఆంగ్లము) అతి సులభముగా చదువుటకును, వ్రాయుటకును మిక్కిలి ఉపయోగకరమైన పుస్తకములు.

అన్ని రకములైన రేడియోలను, ట్రాన్సిస్టర్లను స్వయముగా రిపేరు చేసుకొనుటకును, వాటిని సరిచేయుటకు కావలసిన పనిముట్లను ఆయా భాగముల పటములతో వివరించియున్నది.

BALAJI PUBLICATIONS
17. OILMONGER St, MADRAS—14

# హానీమూన్

యర్రంశెట్టి

— శాయి

(గత సంచిక తరువాయి)

"త్రేలు పిల్లి! నువ్వలా వరిగెత్తా వెందుకు?"

"బల్లేమో అనుకొన్నాను! చిన్నప్పట్నుంచీ బల్లులంటే చచ్చేంత భయం నాకు!" అన్నాడు. ఇద్దరం ఆ తేలుని చీల్చి చెండాడాము.

"చాలా నొప్పిగా ఉంది!" అన్నాను వ్రేలిని నొక్కి పట్టుకొంటూ. వాడు ఓ తాడు తీసుకొచ్చి వేలికి క్రింద గట్టిగా కట్టేశాడు. భర్తే విషం యిక దిగలేదన్నాడు. "కుట్టినచోట బ్లేడుతో కొద్దిగా గియ్యాలని సైన్సులో చదివాం కదా! కోద్దామా?" అన్నాడు

భర్తే ఆ పని చెయ్యడానికి వప్పుకో లేదు నేను.

మనవంట్లో అసలే రక్తం అంతంత మాత్రంగా ఏడ్చింది. ఇక అడ్డమయిన తేళ్ళ కాట్లకీ, పాము కాట్లకీ కోపి పడేస్తుంటే ఇక ప్రవహించడానికేమీ ఉండదన్జెప్పాను.

ఇంకా తేళ్ళు ఉన్నయ్యేమోనని పెట్టడుగున్న ఉన్న కాగితం పైకిలాగాము. అడుగున వంద రూపాయల కాగితం కనిపించింది. ఇద్దరికీ స్పృహతప్పేంత పనయింది.

"మా ఆవిడకూడా ఈ మాత్రం జ్ఞానం ఉంటేచాలు! హాయిగా డార్జిలింగ్ వెళ్ళివచ్చేయచ్చు!" అన్నాడు వాడు. ఆ నోటు ఉన్నదున్నట్లు పెట్టేసి పెట్టె సర్దేసి అక్కడనుంచి లేచాం! వాడింటికి నడిచి హాలు తలుపుగడ బెట్టి వాళ్ళావిడ పెట్టె వెతకబోయాము. మూత తెరచేసరికి పైనే ఓ కాగితం ఉంది. దానిమీద "దొంగ

పెద్ద కథ

తనంగా ఆడాళ్ళ పెట్టెలు వెదకడానికి సిగ్గుండాలి!'' అని వ్రాసి ఉంది.

ఇద్దరం ఉలిక్కిపడి గదంతా చూశాం వాళ్ళావిడ ఎక్కడయినా దాక్కొని మమ్మల్ని ఫూల్ చేస్తుందేమోనని.

''దానికి అతి తెలివి ఉందిలే! దాని పెట్టె ఎప్పటికాయినా సోదా చేస్తామని అలా వ్రాసి పెట్టుంటుంది!'' అన్నాడు సారథి. పెట్లో అక్కడక్కడ బోలెడు గాంధీగారి అర్ధరూపాయలూ, నెహ్రూగారి రూపాయలూ దొరికినయిగాని నోట్లేమీ కనిపించలేదు.

'అంటే మనకున్న సంపదల్లా మన కొచ్చే జీతాలేనని తేలిపోయింది!'అన్నాడు సారధి.

''మరి మిగతా నాలుగొందలు ఎక్కడ్నుంచి తేనటం?'' అడిగాను.

ఎవర్నయినా అప్పడిగుదామన్నాడు. వెంటనే ఇద్దరం 'ఎవర్నయినా' దగ్గరకు బయల్దేరాం. 'ఎవర్నయినా' అంటే మా భాషలో మూర్తన్నమాట. సైకిళ్ళు బయటకు తీసుకొస్తూండగా చూస్తే నా సైకిల్లో గాలి లేదు.

''వెధవసైకిల్! ఈ డొక్కుసైకిల్ అయిదో, పదికో అమ్మేసి క్రొత్త సైకిల్ కొని పారేస్తాను! డార్జిలింగ్ మాని పారేస్తాను!'' అన్నాను కోపంగా.

సారధిగాడు బ్రతిమాలాడు

''సైకిల్‌మీద కోపం డార్జిలింగ్ మీదెందుకు చూపిస్తావ్? పాపం మధ్యలో అదేం చేసింది నిన్ను?'' అన్నాడు.

ఇద్దరం వాడి సైకిల్‌మీదే 'డబుల్స్' వెళ్దామని నిర్ణయించుకొని రోడ్డు మీద కొచ్చాం. నేను వెనుక ఎక్కి కూర్చున్నాను ఎక్కగానే వాడి హాండిల్ ప్రక్కకు తిరిగిపోయింది గాని. వీల్ తిరగలేదు. ఇద్దరం భూమ్యాకర్షణశక్తికి తీవ్రంగా లోనయ్యాం.


''ఇక్కడ భూమికి ఆకర్షణ చాలా ఎక్కువ. కావాలంటే చూడు బోలెడు మంది ఊరికే పడిపోతూంటా రిక్కడ!'' అన్నాడు.

''అదీగాక నీ సైకిల్ హాండిల్‌బార్ లూజయింది!'' అన్నాను.

వాడి తెల్లనిపాంటు మాసిన పాంటులా తయారయింది.

వళ్ళుమండి ఆ సైకిల్ కూడా ఇంట్లో పడేసి నడిచే బయల్దేరాం. టైము తొమ్మిదయింది. మూర్తి పదిదాటితే ఇంట్లో ఉండడు. ప్రతాదివారం పదింబావు బస్సుకి దగ్గర్లో ఉన్న అత్తగారింటికి వెళ్ళిపోతాడు పెళ్ళాం పిల్లలతో. ఎందుకూ వెళ్ళటం అంటే ఎకానమీ డ్రైవ్ అంటాడు. నాలుగురోడ్లు దాటేసరికి సోంబాబు కనబడ్డాడు. వాడలా కనబడడం నాకేమాత్రం నచ్చలేదు.

''ఈ వారం పత్రిక చదివేరా?'' అన్నాడు.



లేదంటే అంతా చదువుతాడేమోనని "చదివాం! ఇప్పుడే అలా చదివి, ఇలా వీధిలో పడ్డాం! కదురా సారధీ!" అన్నాను.

"అవునవును!" అన్నాడు సారధి.

"నా రచన ఎలా ఉంది?" అనడిగాడు.

"అద్భుతంగా ఉంది! ఆఖర్లో హీరోయిన్ పాత్ర చదువుతోంటే ఏడ్చేశాను. చూడండి కళ్ళెర్రగా లేవూ?" సారధి అన్నాడు.

"హీరోయినా?" అన్నాడు సోంబాబు ఆశ్చర్యంగా.

ఇద్దరం బంగారు పడ్డాం.

"కొంపదీసి వీడు రాసిన కథలో అసలు హీరోయిన్ లేదేమో నని."

"నువ్ చెప్పేది సోంబాబు వ్రాసిన కథ కాదురా! జీడిలక్ష్మి సీరియల్!" అన్నానేను.

నరాలని ప్రయత్నిస్తూ.

"అసలు నేను కథ వ్రాయలేదిసారి! ఉత్తరాల శీర్షికలో రెండో ఉత్తరం నేను వ్రాశాను! ఎలా ఉంది?"

"తెలుసులే గురూ! ఆ ఉత్తరం శైలి చూస్తుంటేనే తెలుస్తుంది నువ్వని. ఆ ఉత్తరం అద్భుతంగా ఉందంటూ ఇంకో ఉత్తరం వ్రాసి పోస్టులో కూడా వేశాం!"

"బహుశా వచ్చేవారం! ఇంకో ఉత్తరం కూడా ప్రచురిస్తారనుకొంటాను.... మొత్తం ఆరుత్తరాలు వ్రాశాను పత్రిక్కి. ఒకటి తిరిగొచ్చింది. మిగతావన్నీ అంగీకరింపబడినట్లే!...."

"ఓ! కంగ్రాట్యులేషన్స్!....వస్తాము మాక్కూడా ఉత్తరాలు వ్రాయడం నేర్పకూడదూ? ఇప్పుడు కాదులే! ఓ మంచి రోజు జూసుకొని అర్ధరాత్రి వస్తాం!"

మరి వాడిమాటలు వినిపించుకోకుండా అక్కడినుంచి దూసుకుపోయాము, మూర్తిల్లు చేరుకొని నాలుగుసార్లు పిలిస్తే వాడి భార్య బయటికొచ్చింది తలుపు తీసుకొని.

"ఆయన లేరు!" అంది. మా గుండెలు ఆగిపోయినయి.

"ఎక్కడికెళ్ళారు?"

"ఇప్పుడే రేడియో మాట్లాడ్డం మానేసేనూ, దాన్ని తీసుకొని రిపేరింగ్ షాపు కెళ్ళారు. ఎంతో సేపు కాలేదు. అయిదు నిముషాలవుతుందేమో!...."

వాడు రేడియో బాగు చేయించే షాపు మాకు తెలుసు.

"సరే. అక్కడికే వెళ్దాం! దగ్గరే కదా" అన్నాడు సారథి. ఇద్దరం పది నిముషాల్లో ఆ షాపు చేరుకొన్నాం. అది మూసేసి ఉంది. ఆ షాపు మీద 'ప్రతి మంగళవారం శెలవు' అని వ్రాసి ఉంది.

"మరి ఆదివారం ఎందుకు మూసేసినట్లు?" కోపంగా అడిగాడు సారథి.


"ఎందుకయినా ఛావనీ! ఇప్పుడు మనం మూర్తి నెలా పట్టుకోవటం!" అన్నాను.

"ఇద్దరం కాసేపు ఆలోచించాము.

"షాపు లేదు కాబట్టి వాడింటికి వెళ్ళిపోయుంటాడు." అనుకొని ఇద్దరం మళ్ళీ మూర్తి ఇల్లు చేరుకొన్నాం. తలుపులు తీసే ఉన్నాయి. వాళ్ళావిడ మమ్మల్ని చూసి ఆశ్చర్యపోయింది.

"అరె! ఆయన మీకు ఇప్పుడు ఎదురు పడలేదా?" అనడిగింది.

"లేదు!" అన్నాడు సారధి ఏడుపు స్వరంతో.



"బాగానే ఉంది!" అంటూ నవ్వింది ఆమె.

"ఇందాక మీరటు వెళ్ళగానే, షాపు మూసేసి ఉందని ఆయనిటు వచ్చారు. మీ రొచ్చి షాపు కెళ్ళారని తెలిసి, మిమ్మల్ని కలుసుకొంటానన్జెప్పి యిప్పుడే మళ్ళీ షాపు కెళ్ళేరు!"

"మనం రోడ్డుమీదనుంచి రాకుండా సందుల్లోంచి వస్తే కనబడేవాడు!" అన్నాడు సారధి. వాడే తిరిగొస్తాడని చెప్పి ఇద్దరం వాడింట్లోనే కుర్చీల్లో కూలబడ్డాం. అరగంట అయినాగాని వాడు వచ్చే జాడేమీ కనిపించలేదు.

"మళ్ళీ షాపు దగ్గరకెళ్దామా?"

"అదే! మంచిది. వాడు మనకోసం అక్కడే నుంచున్నాడేమో?" అన్నాడు సారధి.

ఈసారి ఇద్దరం చెరోదారీ బయల్దేరి షాపు చేరుకొన్నాం. అక్కడ మూర్తి లేడుగాని షాపు తెరచి ఉంది.

"మూర్తి వచ్చాడా?" అనడిగాము షాపు యజమానిని.

"వచ్చారు సార్! ఇప్పటివరకూ ఎవరో ఇద్దరు ఫ్రెండ్స్ వస్తారని కూచుని, కూచుని యిక రారేమో అని వెళ్ళిపోయారు...."

"మేమే ఆ ఫ్రెండ్ వెధవలం! ఇంతకూ వాడెటువెళ్ళాడూ?" అడిగాడు సారధి.

"మార్కెట్ వేపు వెళ్ళారండి!"

"ఇప్పుడేం చేద్దాం?" అడిగాను.

"పద! ఇంటికి పోదాం!" అన్నాడు విసుగ్గా.

ఇద్దరం యింటికి బయల్దేరాం. ఇల్లు చేరుకొనేసరికి మూర్తివసారాలో కూర్చుని ఉన్నాడు.

"మీకోసం ఎదుర్చూడలేక ఛస్తున్నాను. అయినా అలా ఎలా మాయమయి పోయార్రా?" అన్నాడు కోపంగా.

ఇంకెప్పుడూ అలా మాయమవ్వమని హామీ ఇచ్చాడు సారధి.

"అది సరేగాని. అర్జంటుగా యాభై రూపాయిలుంటే సర్దండి. రెండ్రోజుల్లో ఇచ్చేస్తాను. ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టాల్సొచ్చింది!" అన్నాడు వాడు. మా గుండెలు గుభేల్ మన్నయి.

"ఏడ్చినట్లుంది! మేమే నీ దగ్గరకు బయల్దేరాం నాలుగొందలు ఇస్తావేమో నని!"

"అట్లయితే నిజంగానే ఏడ్చినట్లుంది! రెండ్రోజులు పోయాంతర్వాత నాలుగొందలు ఇస్తాను. ముందు ఎవడి దగ్గరయినా సరే అప్పుతెచ్చి త్వరగా యాభై రూపాయలు అప్పివ్వండి!" నాకు ఛటుక్కున మా ఆవిడ పెట్టెడుగున ఉన్న వంద రూపాయిల నోటు గుర్తుకొచ్చింది. వెంటనే వెళ్ళి పెట్టి తీసి వెదికాను. అక్కడేమీ కనిపించలేదు. ఖంగారుగా నా భార్యని పిలిచి అడిగాను వందరూపాయల వైనం.

"బాగుంది. ఎదురింటి పిన్నిగారు దాయమని ఇచ్చిందది. ఇందాక వచ్చి మళ్ళీ కావాలని పట్టుకెళ్ళిపోయింది! మన మొఖాలకు వందరూపాయలు దాయటం కూడానా?"

"ఇద్దరూ వట్టి వెధవల్రా! దమ్మిడీ ఉపయోగం లేదు!" అని కోప్పడి వెళ్ళి పోయాడు మూర్తి.

## సోషల్ పిక్చర్

- 'రాధా' (బాధగా)
'బావా' (జీరపోయిన స్వరంతో)
''మన పెళ్ళి ఈ జన్మకు జరగదు. ముసలితల్లి, కుంటి చెల్లెలి జీవిత గమనమే నా ధ్యేయం. కట్నంకొరకు మరొకతెని పెళ్ళాడక తప్పదు,'
'పోనీలే బావా! ఈ జన్మకు కాకపోయిన మరో జన్మకయినా మనిద్దరం భార్యాభర్తలం అయి తీరుతాం!' (కళ్ళ నీళ్ళు తుడుచుకుంటుంది)
'నన్ను అపార్థం చేసుకోకు రాధా' (గుండె చెత్తు పట్టుకొని)
'లేదు బావా....లేదుబావా....'' (చివ్వునవెనుదిరిగి నడకలాటి పరుగు)

"మిగతా కార్యక్రమం సాయంత్రం ఆలోచిద్దాం లేరా! ఆకలేస్తూంది! అన్నం తిని ఓ కునుకు తీస్తాను!" అన్నాడు సారధి. లోపలికెళ్ళబోతూంటే మెట్లదగ్గర మేము లెఖ్ఖలు వేసుకొన్న కాగితం ముక్కలు ముక్కలుగా కనిపించింది.

"ఇది తప్పకుండా మా చిన్నిగాడిపనే! ఆ రాస్కెల్‌ని చిరగ్గొడతాను!" అంటూ లోపలికెళ్ళాడు సారధి. ఆ తరువాత కొద్ది సేపట్లోనే చిన్నిగాడి గొంతు మా రెండిళ్లూ ఎగిరిపోయేలా ఏడుస్తూ వినిపించింది.

జీతాలు అందగానే మేము ప్రయాణ సన్నాహాలు ఆరంభించాం మూర్తి కూడా నాలుగొందలు సర్దేశాడు. వెంటనే మేము ప్రయాణానికి ఏమేం వస్తువులు తీసుకెళ్ళాలో నిర్ణయించడానికి మా యింట్లో సమావేశమయ్యాం.

'బట్టలకు రెండు సూట్ కేసులు' అన్నాడు సారధి.

ఒప్పుకొన్నాను.

"రెండు బెడ్డింగులు!" అన్నాడు

"అవసరమంటావా?"

'బావుంది. డార్జిలింగ్‌లో చచ్చేంత చలని వినలే! బెడ్డింగ్‌లు లేకుండా తిరిగి వద్దామనేనా?" అంది మా ఆవిడ.

"నువ్ నోర్మూసుకో! నీబోడి సలహా ఎవరూ అడగలేదు!" అని లోపల అనుకొని బయటకు "సరే! రెండు బెడ్డింగులు!" అన్నాను. ఆ మాట కాస్తా పైకంటే ఏమవుతుందో నాకు బాగా అనుభవం.

ఓసారిలాగే మాట మీద మాటొచ్చి "నోర్మూసుకో!" అన్నాను. అంతే!

## క్రైమ్ పిక్చర్

● "ఎవరు నువ్వు?"
బాండ్ ...జేమ్స్‌బాండ్ ...." (తెలుగు పిక్చరైతే మరోపేరు)
"ఎందుకొచ్చావ్?" (వయ్యారంగా చూస్తూ వుంటుందామె)
"నిన్నరాత్రి ఎక్కడున్నావ్?" (సైలెన్సర్‌ని పాంటు జేబులోంచి తీస్తూ)
"అదంతా నీకనవసరం" (ఉరిమి చూస్తుంది.)
"చూడు మిస్ నేను దేశం కోసం ఈ పరిశోధన సాగిస్తున్నాను మీరు నాతో తప్పక సహకరించాలి" (ఓరగా చూస్తూ)
"నేనేమిటీ... దేశమేమిటీ!! (ఆశ్చర్యం)
'మిస్. విమల. అబద్ధమాడకు.' (చిరునవ్వు)
'నేను మిసెస్ కమల. ప్రక్కింట్లో విమలవుంది'
'సారీ'! (తలుపు తెరుచుకొని ఒకే పరుగు)

ఆవిడ నోరు మూసుకుపోయింది. ఒకటి కాదు-రెండు కాదు-నాల్రోజులు అన్నం చిమిడిపోయా పప్పు మాడిపోయి-కూరలో కారంలేక_ఏమిటంటే మాట్లాడదు. నోటి వంక చూపిస్తుంది. 'మీరేగా మూసుకో మన్నారు' అని సంజ్ఞ చేస్తుంది. అప్పట్నుంచీ అలాంటి పదాలన్నీ లోపలే అనడం అలవాటు చేసుకొన్నాను. సారధిగాడు అసలు లోపలికి కూడా అనుకోడట వాళ్ళావిడ మరీ ఘటికురాలు. పెదాల కదలిక నుబట్టే లోపల ఏమనుకొంటోందీ గుర్తిం చేస్తుందట. ఓసారిలాగే ఏదో తగాదావచ్చి నోట్లోనే 'ఏడుపుమొహం' అనుకున్నాట్ట. అంతే 'నన్నేడుపుమొహం' అంటారా అని ఏడుస్తూ కూర్చుందిట.

'రెండు టిఫిన్ బాస్కెట్లు' అంది సారధి వాళ్లావిడ.

''రెండు వంటిళ్లు!'' అన్నాడు సారధి.

''ఊహూ! పెద్ద వెక్కిరింపు తట్టొచ్చు-అనలేమీ అక్ఖర్లేదులే పొండి!'' అంటూ ఆవిడ విసురుగా ఇంట్లోకి వెళ్ళిపోయింది.

నిరసన సూచకంగా మా అవిడకూడా అక్కడినుంచి వాకౌట్ చేసింది.

సారధిగాడే వెళ్ళి వాళ్ళని బ్రతిమాలి తీసుకొచ్చి కూర్చోబెట్టాడు.

అందరం రాజీకొచ్చి ఒఖ్ఖ టిఫిన్ బాస్కెట్ లిస్టులో వేశాం.

''ఫ్లాస్క్ ఒకటే!''

సరేనన్నాం.

"ఒక ఎయిర్ బాగ్!'' గుర్తు చేశాను.

ఒప్పుకొన్నాం

"సామానింతకంటె ఎక్కువుంటే ఓ గూడ్సుబండి మాట్లాడుకోవాల్సిందే!'' అన్నాను

ఇక సూట్ కేసుల్లో బట్టలెన్ని తెచ్చుకోవాలన్నది ప్రశ్న.

'మగాళ్లు నాలుగు జతలు, ఆడాళ్ళు నాలుగు జతలు' అన్నాడు సారథి.

వాళ్ళావిడ ఏమాత్రం ఒప్పుకోలేదు

"అవి కూడా ఎందుకు? అసలు బట్టలేమీ అవసరం లేదండి.

"ఛ! ఇంత పెద్దాళ్ళం బట్టల్లేకుండా రైలెక్కితే చూసేవాళ్ళు ఏమయినా అనుకొంటారేమో!" అన్నాను.

''ఛీ! పాడు! మీతో మాట్లాడ్డం నాదీ బుద్ధి తక్కువ!'' అంది ఆవిడ నవ్వుతూ.

"మరి నా పువ్వుల చొక్కా....'' అన్నాడు చిన్నిగాడు ఏడుపు మొదలెడుతూ.

''నోర్మూసుకో వెధవా! ప్రతిదానికీ ఏడుపు!అన్నీ తండ్రిపోలిక లొచ్చినయి!'' అంటూ కసురుకొందామె.

కేలండరు తీసుకొచ్చి మంచి రోజు చూశాము.

''శుక్రవారం చాలా అద్భుతమయిన రోజని తెలిసిపోయింది.

(సశేషం)

# హనీమూన్ ఎక్స్‌ప్రెస్

— శాయి

(గత సంచిక తరువాయి)

రైల్లో ఆ రోజుకి రిజర్వేషన్ కోసమని సురా డు కాఫీలు త్రాగి స్టేషన్‌కు బయల్దేరాం. రిజర్వేషన్ కౌంటర్ ముందు పెద్ద హేను మేకలు తిరిగి ోయి ఉంది 'క్యూ'

'ఇంత పొడుగుందేమిట్రా 'క్యూ' అని సారధి భుజం మీద చేయి వేశాను కాని వాడక్కడ కనిపించలేదు. ఆశ్చ ర్యంగా వెతికాను. అక్కడే క్రింద తల పట్టుకొని కూర్చుని ఉన్నాడు.

"ఏమైందిరా!" అన్నాను ఖంగారుగా.

"'క్యూ' రాబాబూ! అది చూసేసరికి కళ్ళు తిరిగినాయి ఇంత పొడుగు 'క్యూ' లో ఏనాడయినా నుంచున్నామా చచ్చామా?" అన్నాడు నీరసంగా.

"ఈక్యూలో నుంచుంటే ఇంటికి చేర తామని నమ్మకం లేదు!" అన్నాడు దిగు లుగా.

అన్నట్లు మన వీధిలో పంపుదగ్గ రింట్లోని సీతాపతి రైల్వేలోనే యేదో ఉద్యోగం చేస్తున్నారని చెప్పాడు గదా. రైల్వే మినిష్టర్ చెయ్యి విరిగేట్లు షేక్ హేండ్ ఇచ్చారనీ. లాల్‌బహదూర్ శాస్త్రి పీడి వాకచక్యం చూసి వళ్ళుమండి గాఢంగా కౌగలించుకొన్నాడనీ, చెప్తూండే వాడు. వాడినడుగుదాం క్యూలో వెళ్ళనవ సరం లేకుండా పని జరిపేస్తాడేమో!"

ఇద్దరం సీతాపతిగురించి గేటు దగ్గర టి. సి. ని ...ం.

"ఆయన మీ బంధువా సార్?" అవడి గాడు టికెట్ కలెక్టర్ మర్యాదగా.

"ఓహో! వాడికి చాలా పరువున్న ట్లుంది" అన్నాడు సారధి మెల్లగా.

"అం బంధువు కాదు గానీ, ఫామిలీ ఫ్రెండ్ లే!" అని దర్జాగా చెప్పాం.

"పదం... నేను తీసుకెళ్తాను!" అంటూ మా వెంబడే బయల్దేరాడు. త్రోవలో మెల్లగా అన్నాడతను.

పెద్ద కథ

"ఆయనకొక్కించెం రికమెండ్ చెయ్యాలి సార్! నా ఇంక్రిమెంట్ ఆగిపోయింది. ఆయ న్తలచుకొంటే నిముషాల్లో అయి పోతుంది!"

"పోన్లేరా చెబుదాం!" అన్నాడు సారధి.

స్టేషన్లోని పెద్ద గదిలోకి తీసుకెళ్ళా డతను. లోపల ఓ సూట్ వాలా ఫాన్ క్రింద కూర్చుని ఫోన్లో ఎవరితోనో మాట్లాడుతున్నాడు.

"మీ కోసం వెదుకుతోంటే నేనే తీసు కొచ్చాను సార్ వీరిని!" అన్నాడు టి. సి. ఆయనతో.

"ఏం కావాలి?" అన్నాడా ఆఫీసరు.

"హబ్బే.... మీరు కాదు.... సీతాపతని, మా వీధిలో ఉంటాడతను .... అంటే అదే! గవర్నర్ పేట లేదూ ... రైల్వేలో చేస్తున్నాడు... ఆయనకోసం"

"సరిగ్గా తెలుసుకోకుండా, యిలా కన బడ్డ ప్రతీ వాడినీ తీసుకొచ్చావంటే నీకు ఛార్జిషీటిస్తాను!" అన్నాడతను టి. సి. తో.

ముగ్గురం బయటికొచ్చాం.

"సీతాపతంటే ఈయన కాదండీ! మా వాడు నల్లగా, పొట్టిగా...."

"పోది అడిగండి!" అనేసి చక-చక వెళ్ళిపోయాడా టి. సి.

సీతాపతి గురించి మరో ఇద్దరు ముగ్గు రనడిగి చూశాం.

"సీతాపతులు వెరశీ డజను మందున్నా రయ్యా! అందులో ఏ సీతాపతి?" అన్నాడో సీతాపతి. ఇక లాభం లేదని బయటి కొచ్చేస్తూంటే మా క్కావల్సిన సీతాపతి మా కెదురొస్తూ కనిపించాడు.

"ఏమిటిలా వచ్చారు?" అన్నాడు నవ్వుతూ.

"నీ కోసమేనయ్యా బాబూ! వచ్చే శుక్ర వారానికి రిజర్వేషన్ కావాలి. అక్కడేమో కిలోమీటరు పొడుగునుంది క్యూ!" అన్నాము.

"ఓస్! అంతేనా? పదండి!" అంటూ మమ్మల్ని వెంబడి తీసుకెళ్ళాడు. 'క్యూ' దాటి వెళ్తుండగా మా ఆఫీసులో పన్జేసే బ్రహ్మానందం, మధ్యలో నుంచుని కని పించాడు. వాడినిచూసి జాలిపడ్డాడుసారధి.

"రిజర్వేషన్ కోసమేనా?" అనడి గాడు.

"అవునండీ! ప్రొద్దుట్నుంచీ యింత వరకూ ఎనిమిదడుగులు ముందుకువేశాను. మరి మీరో?"

"మేమూ అందుకే!" అన్నాడు సారధి.

"అలాగయితే క్యూలో నుంచో లేదేం?"

"ఛ! వెధవ క్యూలో ఎవడు నుం చుంటాడోయ్! ఏనాడూ నుంచోలేదు,

అయినా స్టేషన్లో చాలా ఇన్ఫ్లూయెన్స్ ఏడ్చింది మేము డార్జిలింగ్ వెళుతున్నా మని తెలిపి అతను మా వీధిలోనే ఉంటాడులే—తనే మా యింటి కొచ్చాడు రిజర్వేషన్ చేయిస్తానని మేము కూడా రానవసరం లేదన్నాడు గానీ-సరదాగా వచ్చాం!....'' అన్నాడు సారథి. వాడు చెప్పేదంతా నాకూ నిజమే నేమో అని పించింది.

బ్రహ్మానందం ఇప్పుడు చాలా నమ్ర తగా నిలబడ్డాడు.

''అలాగాండి! అవునండి!'' అన్నాడు చేతులు జోడించుకొని

అదివరకు వాడు ఆఫీసులో పెద్దగా మాట్లాడే వాడు

'వస్తా' అంటూ మేము తీరిగా నడిచి రిజర్వేషన్ ఆఫీస్ దగ్గరకు నడిచాము. అప్పటికే సీతాపతి లోపలకు వెళ్ళి రిజ ర్వేషన్ క్లర్క్‌తో మాట్లాడు తున్నాడు.

''రైల్వే వాడివయితే మాత్రం? నువ్వె వరో నాకు తెలీదు. వెళ్ళి క్యూలో రా. ఇంకా గొణిగావంటే పోలీస్‌ని పిలుస్తాను'' అన్నాడు రిజర్వేషన్ క్లర్క్.

''కొంచెం మెల్లగా మాట్లాడండి! అవతల మా వాళ్ళున్నారు!'' అన్నాడు సీతాపతి భయంగా

''మెల్లగా ఏమిటోయ్! ముందు బయటకు నడు!'' అన్నాడతను మరింత గట్టిగా. సీతాపతి బయటి కొచ్చేశాడు. ఏడుపుకి సిద్ధంగా ఉన్న అతని మొహం మా దగ్గర కొచ్చేటప్పటికి నవ్వుగా మారి పోయింది.

''ఒక్క సీటుకూడా లేదండీ ఆరోజుకి ఆ మర్నాటికయితే ఎన్ని కావాలంటే అన్ని ఇస్తానన్నాడు పాపం చాలా బాధ పడ్డాడు లేవని చెప్పటానికి కాఫీ తెచ్చిస్తా నంటోంటే బలవంతం మీద బయట పడ్డాను....'' అన్నాడు.

''ఫర్లేదులే!'' అంటూ బయటకు నడిచాం.

సీతాపతి వెళ్ళిపోగానే నేను గట్టిగా నవ్వేశాను.

''ఎందుకు!'' అన్నాడు సారథి కోపంగా

'ఇప్పుడు 'క్యూ'లో నుంచోక తప్పదుగదా! ఈ పని అప్పుడే చేస్తే ఈ పాటికి చాలామంది కంటే ముందు ఉండే వాళ్ళం.'' మధ్యలో బ్రహ్మానందం పలుకరించాడు.

''అదృష్టవంతులు సార్! అయిదు నిమషాల్లో పనయిపోయింది!'' అన్నాడు.

''అవును'' అన్నాడు సారథి కోపంగా ఇక ఆ వేళకి చస్తే 'క్యూ' లో నుంచోడానికి వప్పు కోలేదు. బ్రహ్మా నందం చూస్తే పరువు పోతుందన్నాడు. ఇద్దరం ఇంటి కొచ్చేశాం.

వసారాలో మా తాతయ్య కూచుని ఉన్నాడు. నాపై ప్రాణం పైనే ఎగిరి

పోయింది. తనెక్కడ మాతో బయల్దేర తాదో అని, అనుకొన్నంతా అయింది కూడానూ.

దార్జిలింగ్ వెళ్తున్నారని తెల్సింది. త్రివేణీ సంగమం వెళ్ళాలని ఎప్పట్నుంచో అనుకోవడం ఎలగూ మీరటు వెళ్తున్నారు గదాని బయల్దేరాను....' అంటూ మొదలెట్టాడు. భోజనాలయాక ''కాని నీకో కార్డు ముక్క వ్రాసి పడేద్దామను కొంటున్నాను రమ్మంటూ. నువ్వీలోగా రానే వచ్చావ్!''

"అలా చెప్పువాడికి! నాలాంటి ముసలాడిని వెంట త్రిప్పడం మీకొంచెం కష్టమే అనుకో! అయినా పెద్ద చిన్నా అంటూ ఉండాలి గదా!''

నాకు సారధిగాడిమీద వళ్ళు మండి



అల్హాబాద్! మేము వెళ్ళేత్రోవలో లేదే!" అన్నాను తప్పించు కోడానికి ప్రయత్నిస్తూ. ''ఎందుకు ఉండదురా! దార్లోవచ్చేట్లుగా మనం వెళ్తేసరి కొంచెం ఖర్చు ఎక్కువవు తుందనుకో! అదంతా నేను చూసుకొంటా గదా!....''

''నోర్మూసుకోరా! తాతయ్య వెళ్ళా లంటూంటే కాదంటా వేంటి? నువ్వు కూడా వద్దూగాని తాతయ్యా! అసలు నేనే పోయింద

''తాతయ్య సంగతి ఇద్దరకూ బాగా అనుభవమే! మహావాద స్తం మనిషి.

కాసేపయిం తర్వాత సారధి నన్ను ప్రక్కకు తీసుకు పోయి అన్నాడు.

"నీకు తెలీదురా రాస్కెల్. తాతయ్య మనతో రావడం చాలా ఆరోగ్యం మనకి. మన బడ్జెట్ ఇప్పటికే దారుణ మయిన లోటులో ఉంది. పైగా ఏదయినా అరాం

తరంగా అర్చొచ్చినా కూడా తాతయ్య మనకి అందగా ఉంటాడు....ఇలాంటి వన్నీ గ్రహించు కోవాలోయ్!'' తప్పయి పోయిందని ఒప్పుకొన్నాను.

దాంతో మాకు ఆర్థికబాధ తప్పి పోయింది. ఉత్తరక్షణంలోనే ఇద్దరం రైల్వే టైం టేబుల్లు తీసుకొని అలహాబాద్ మీదుగా డార్జిలింగ్ వెళ్ళే రూట్లు కని పెట్టాం. ఝాన్సీ వెళ్ళి అక్కడి నుంచి మానెకపూర్ మీదుగా అల్హాబాద్ చేరు కోవడం. అక్కడినుంచీ బరోని మీదుగా సిలిగురి వెళ్ళి డార్జిలింగ్ చేరుకోడం-ఇది సారథిగాడు కనిపెట్టిన తేలికయిన మార్గం కానీ అదే చాలా చుట్టు తిరిగి వెళ్ళే మార్గమని ఏ మాత్రం బుర్రలేని వాడు గాని ఆ రూట్లో వెళ్ళడని తర్వాత తెలి సింది. (అప్పటికి సగం ప్రయాణం అయిపోయింది.)

మర్నాడు ప్రొద్దున్నే ఇద్దరం రిజర్వే షన్ క్యూలో నిలబడ్డాం. మేము వెళ్లే ప్పటికే పెద్ద 'క్యూ' ఉందక్కడ. మా ముందున్న ఓ కాలేజి స్టూడెంట్ 'లలలా' అంటూ ఇంగ్లీష్ ట్యూన్ పాడుతున్నాడు.

"కౌంటర్ దగ్గరకి షుమారుగా ఎప్ప టికి చేరతా మంటారు?'' అడిగాడు సారథి

"'క్యూ' ముందున్న ఆ ముసలా యన్ని చూశారా?'' అడిగాడు కుర్రాడు.

"ఆయన 'క్యూ'లో చేరినప్పుడు నాలానే ఉండేవాడు. అక్కడికి చేరుకొనే సరికి ముసలాడయి పోయాడు. అదీ సంగతి! ఫర్లేదులే! నవ్వండి! ఇదిజోకు!'' బాగోదని కొంచెం నవ్వాను. సారథి మొఖమాటానికయినా నవ్వలేదు. మధ్యా హ్నం భోజనాలు లేవు. రెండింటికి కౌంటర్ చేరుకున్నాం. తీరా శుక్రవారం నాడు ఒక్క సీటు కూడా ఖాళీ లేకుండా నిండి పోయింది. "శనివారం నాడు దొరుకుతవి బెర్తులు కావాలా?'' అడిగాడు రిజర్వేషన్ క్లర్క్.

"శనివారం నాడు అష్టమి కదా. అష్టమి నాడు ఎలా బయల్దేరటం?'' అన్నాడు సారధి.


"ఆ! మీలాగా తిథుల్ని నక్షత్రాల్నీ చూసుకొంటూ కూర్చుంటే నెలలో ఇరవై రెండు రోజులు రైళ్ళు నడవ్వు! ' అన్నా డతను. "త్వరగా తేల్చండి! వెనకచాలా మంది ఉన్నారింకా'' అంటూ గదమా యించాడు కూడా.

'అదేమీ చూడక పోబట్టే రైళ్ళు ఇలా పడిపో తున్నాయి!'' అన్నాడు వెనుక నుంచి ఓ శాస్త్రుల్లుగారు.

"సరే! ఆ రోజుకే ఇవ్వండి!'' అన్నాడు సారధి.

డబ్బు కట్టేసి టికెట్లు తెచ్చుకున్నాం.

ఇంటికెళ్ళేసరికి మా సతీరత్నా లిద్దరూ చాలా ఆదుర్దాగా ఎదురు చూస్తు న్నారు.




"ఇలా చెప్పా చెయ్యకుండా అంత పేపుండి పోతే మా కివతల ఆదుర్దాగా ఉండదూ?" అన్నారు.

"అంచే మేము రావడం కొంచెం ఆలస్యమయితే. మా కోసం ఆదుర్దాపడే ప్రాణులున్నాయంటారు!" అన్నాడు సారధి నవ్వుతూ.

"ఆ! మా శ్రాద్ధం! మీ కోసం కాదు ఆదుర్దా! జేబులో అంత డబ్బు పెట్టుకు పోయారు. జాగ్రత్తగా ఉందో లేదోనని" అన్నారు వాళ్లు.

ఆ మాటలకు మా ఇద్దరకూ చాలా కోపమొచ్చింది గానీ మామూలుగానే ఊరుకొని సహించాము. అసలు సంగతి తరువాత "అష్టమినాడు ప్రయాణమా?" అంటూ ఇంతెత్తున లేచారు. సర్ది చెప్పే సరికి తల ప్రాణం కాళ్ళకొచ్చేసింది.

"ఆ మాట కొస్తే ఓ దుర్ముహూర్తంలోనే ఈ ఉద్యోగం తాలూకూ ఇంటర్వ్యూ అయింది. మరి నాకీ ఉద్యోగం దొరక లేదూ?" అన్నాడు వాడు.

"ఆ లెక్క కొస్తే ఓ వెధవ ముహూర్తంలో మనకు పెళ్ళి చూపులయినయి. మరి దాన్తాలూకూ చెడు తగిలే కదా నాకు మీతో పెళ్ళయిందీ?" అందావిడ

"హాయిగా ఆ ఫుట్‌బాల్ గంగాధరాన్నే చేసుకోవాల్సింది. ప్రాక్టీస్‌కోసం

రోజూ విన్నే తంతూదేవాడు!'' అన్నాడు సారథి కోపంగా.

ఆవిడకు ఫుట్‌బాల్ ఆటగాళ్ళంటే ఇష్టం. అంచేత సారథికి వాళ్ళంటే మంట.

ఝామ్మంటూ ప్రయాణ సన్నాహాలు ప్రారంభించేశాం. అష్టమి రానే వచ్చింది. ప్రొద్దున్నే లేచి ముందు బెడ్డింగులు సిద్ధం చేయాలనుకొన్నాం. మా యింట్లో బెడ్డింగ్‌ని బెల్టుల్లోపల బంధించడానికి చాలా అవస్థలు, బలం ఉపయోగించాల్సివచ్చింది. చివరకు అదో ఏనుగులా తయారయింది. వాడి బెడ్డింగ్ వాళ్ళింట్లో అటక మీద ఉంది దాన్నిబయటకు తీసుకెళ్ళి దుమ్మంతా దులిపేసరికి రెండు గంటలు పట్టింది. దా న్తాలూకూ దుమ్మూ ఆ వీధంతాపొగలా వ్యాపించేసింది. చుట్టుప్రక్కల ఇళ్ళవాళ్లు దాని ఘాటుకు చాలా సేపటివరకూ దగ్గటం వినిపిస్తూనే ఉంది. దాన్నిండా బట్టలు, దుప్పట్లు సర్ది తీరాకట్టబోయేసరికి బెల్టులు కనిపించలేదు ఇల్లంతా గాలించేసినా లాభం లేకపోయింది.

''మన చిన్నిగాడు ఆ మధ్యనోసారి వాటితో ఆడుకొన్నాడు!'' అంది వాళ్ళావిడ.

''నా కనుమానంగానే వుంది! ఇదా రాస్కెల్‌గాడి పని అని....'' అంటూ పళ్లు బిగపట్టి వాడికోసం వెతికాడు. నేనూ గదిలో వెతికాను. పట్టి మంచం క్రింద కూచుని కనిపించాడు.

''ఏం చేస్తున్నావురా ఇక్కడ?'' అడిగాను.

''ష్!అరవకు బాబాయ్! నాన్న నాకోసం వెతుకుతున్నాడు! వెళ్ళిపో!'' అన్నాడు చివరకు ఆ బెడ్డింగ్ కొబ్బరి తాడుతో కట్టాల్సి వచ్చింది. రెండు సూట్ కేసులూ కూడా తయారయినయి.టిఫిన్ బాస్కెట్ ఆ రాత్రి తయారు చేయాల్సిన బాధ్యత లేడీస్ సెక్షన్‌కిచ్చాం! తాతయ్య రేకుపెట్టె క్రొత్త అయిటం. అదొక్కటే యాభై కిలోల బరువుకి తగ్గలేదు తెల్లారుజామున మూడింటికి బండి.

''ప్రొద్దున్నే మెలకువ వస్తుందో లేదో'' అన్నాడు సారథి.

''పోనీ స్టేషన్‌కి వెళ్ళి అక్కడే పడుకుందేసరి!'' అంది సారథి భార్య.

''అప్పుడుగాని సామాను పోగొట్టుకొనే భాగ్యం కలుగదు!''

''అలారం పెట్టుకొందాం.'' అన్నాను, అందరికీ ఆ అయిడియా నచ్చింది.

''ఓ వేళ అది మోగకపోతే?'' అంది మా ఆవిడ అంతవరకు అది చాలాసార్లు మఱ్ఱల్నన్యాయం చేసిన రోజుల్ని గుర్తుకి తెస్తూ.

"అదీ ఆలోచించాల్సిందే" అంటూ ఆలోచనలో పడ్డాడు సారధి.

"పిచ్చివెధవల్లారా! నాకు రెండింటి నుంచీ మెలకువగానే ఉంటుంది. నేను లేపుతా లే పడుకోండి." అన్నాడు తాతయ్య

ఎందుకయినా మంచిదని అలారం కూడా పెట్టుకొని. పెందలాడే ఏడున్నరకి పడకలమీద చేరాం.

"పెందలాడే పడుకొంటే, చాలా తెలిగ్గా మెలకువ వచ్చేస్తుంది!" అన్నాడు సారధి. మేము పి యు సి చదివేప్పుడు ఓ తమాషా జరిగింది.

మా క్లాస్ వాళ్ళందరం కలిసి నాగార్జున సాగర్ ఎక్స్‌కర్షన్ వెళ్ళాలనుకొన్నాం. ప్రొద్దున్నే అయిదుగంటలకల్లా కాలేజి నుంచి బస్ బయల్దేరేట్లు ఏర్పాట్లు జరిగినయి. అంటే నాలుగున్నరకల్లా కాలేజీకి అందరూ చేరుకోవాలన్నమాట. మేము అంతకు ముందెప్పుడూ ఆ టైముకి లేచి ఎరగము. అందుకని మా గది యజమాని వెంకట్రామయ్య గారికీ సంగతి చెప్పి నాలుగ్గంటలకు లేపమని బ్రతిమాలి వచ్చాం. చాము ఉదయం మాకు మెలకువ వచ్చే సరికి రూములోనే ఉన్నాం. టైము తొమ్మిదయిపోయింది కోపంగావెళ్ళి వెంకట్రామయ్య గారి తలుపుకొట్టాం. మమ్మల్ని చూసి ఆశ్చర్యపోయాడాయన.

"వెళ్ళలేదేం ఇవాళ ప్రోగ్రాం కేన్సిలయిందా?" అన్నాడు.

"బాగుందండోయ్! మీకే మెలకువ రానప్పుడు మమ్మల్ని లేపుతానని ఎందుకు చెప్పారు?" అనడిగాడు సారధి కోపంగా.

ఆయన ఘొల్లున నవ్వాడు.

(సశేషం)

## ది బెస్ట్

● "నిజం చెప్పండి డాక్టర్‌గారూ! నేను కోలుకోవడానికి ఏమైనా అవకాశం ఉందా?" దీర్ఘంగా అన్నాడు పేషంటు.

"మీరేం కంగారు పడకండి. ఈ జబ్బు వచ్చిన వాళ్ళు 10మందికి 9 మంది చనిపోతారని వైద్య శాస్త్రంలో ఉంది. ఇప్పటికి నా దగ్గర యీ జబ్బు వాళ్లు 9మంది చనిపోయారు, నువ్వు పదోవాడివి. కనుక నువ్వు తప్పక బ్రతుకుతావు. కంగారు పడకు" ధైర్యం చెప్పాడు తల పండిన డాక్టర్.

—రంకిరెడ్డిరాము, కాకినాడ-3.

పెద్ద కథ

# హానీమూన్ యాక్సిడెంట్

— శంకు

(గత సంచిక తరువాయి)

"విరా అసాధ్యం కూలిపోనూ! ఇద్దర్నీ గ్లాసుడు నీళ్ళు మొఖాన్న కొట్టి లేపి, మీరు గదికి తాళంవేసేవరకూ ఉండి మరీ తిరిగి వెళ్ళాను.... అలాగయితే మళ్ళీ గదిలో కొచ్చి పడుకొన్నారన్న మాట." అన్నాడు ఇంకా నవ్వుతూ.

కాఫీపటి తర్వాత మా క్లాస్ కుర్రాళ్ళందరూ గది కొచ్చారు. అసలు మా ప్రోగ్రాం ఏర్పాటు చేసిన లెక్చరర్‌గారు నిద్ర మెలకువరాక రాలేదుట. అంచేత అది కాన్సిల్ అయి పోయిందా రోజుకి.

టైము చూశాను. పదయిపోయింది. నిద్ర ఏమాత్రం పట్టటం లేదు సారధి కూడా అటూ ఇటూ పొర్లుతూనే ఉన్నాడు. ఇంకా నాలుగ్గంటలు మాత్రం మిగిలింది. తాతయ్య వసారాలో రామదాసు కీర్తనలు పాడుతూనే ఉన్నాడు. బలవంతంగా కళ్ళు మూసుకొన్నాను. నిద్ర పడుతోందగానే కెవ్వున కేకవినబడి లేచికూర్చున్నాను. సారధి భయం భయంగా ఏమిటో మాట్లాడు తున్నాడు. వెంటనే లైట్‌స్విచ్ వేశాము. వాడికేకకి ఇంట్లో వాదీలేచి కూర్చున్నారు. వాడిని తట్టిలేపి కూర్చో బెట్టాను.

"ఓరి! కలా?" అన్నాడు ధైర్యం తెచ్చుకుంటూ.

"ఏమయిందిరా?" అనడిగాను.

"పీడ కలొచ్చిందిః" అన్నాడు వాడు చెమటలు తుడుచుకొంటూ.

"ఏమిటది?"

"నేను నయగారా జలపాతం దగ్గర నుంచుని చూస్తున్నాను. ఒక అమెరికన్ వచ్చి సిగరెట్ వెలిగించుకోడానికి అగ్గిపెట్టె అడిగి తీసుకొన్నాడు. అది తిరిగి

నాకు ఇవ్వాల్సి వస్తుందని నన్ను ఆ జల పాతంలోకి తోశేశాడు. దెబ్బ తగుల్తుందేమోనని భయమేసింది!'' అన్నాడు

ఆ తరువాత ఎవరికీ అంతగా నిద్ర పట్టలేదు.

ఓ సారి ఎదురింటాళ్ళ పెంపుడు పిల్లి దొంతరగా ఉన్న గిన్నె లన్నిటినీ కదిపి ఆర్కెస్ట్రా వాయించింది. మరోసారి చిన్నిగాడు భోరున ఏడుస్తూ లేచికూర్చున్నాడు. ఏమిట్రా అంటే చెప్పడు. అరగంట బ్రతిమాలితే చెప్పాడు తన తెల్ల బలపం శీనుగాడు లాక్కొన్నాట్ట.

''అన్నీ తండ్రి బుద్ధులే! వెధవకలలూ వీడూనూ!'' అంటూ విసుక్కొని నిద్ర పుచ్చింది సారధి భార్య. ఈ సారి కలత నిద్దర పడుతూండగానే ఎందుకో చటుక్కున మెలకువ వచ్చింది. టైము చూస్తే మూడుంపావు అయింది. సైరన్‌లా అరచి అందర్నీ లేపేశాను. హడావుడిగా అందరూ తయారవటం మొదలు పెట్టారు. అలారం గడియారం, తాతయ్య ఇద్దరూ మేము లేచాక మ్రోగడం ప్రారంభించారు.

''అప్పుడే మూడుంబావెక్కడవుతుందిరా! పిచ్చాళ్ళారా! ఇంకా జాముకోడి కూయనేలేదు!'' అన్నాడు తాతయ్య. ఆయన్ని బలవంతంగా తీసుకెళ్ళి రిక్షాలో పడేశాం. అందరం రిక్షాల్లో సర్దుకొని బయల్దేరే సమయానికి వాళ్ళావిడ కెవ్వున అరచింది

'ఏమిటి?'' అన్నాను రిక్షాదిగి.

''చిన్నిగాడు కనబట్టంలేదు!''

సారధి పళ్ళు కొరుకుతూ తలుపుతాళం తీసి మళ్ళీ ఇంట్లోకి వెళ్ళాడు. అయిదు నిముషాల గాఢమయిన సోదాతరువాత వాడు విడిచిన గుడ్డల పెట్టె వెనకాల నిద్ర పోతూ కనిపించాడు.

వాడిని వెదానుడా వాయించి రిక్షాలో పడేశాడు. దాంతో వాడు పాశ్చాత్య సంగీతం మొదలెట్టాడు. ఆ వీధిలోని వాళ్ళంతా కిటికీల్లోంచి, తలుపులు తీసుకొని బయటకు చూడసాగారు ఆ ఏడుపుకి. వాడెవరో చంపేయడానికి తీసుకెళ్తున్నట్లూ. ఈ సంగతి ముందే కనిపెట్టినట్లూ ఏడుస్తున్నాడు వాడు. స్టేషన్ చేరుకొనే సరికి నాలుగయి పోయింది. ఎంక్వయిరీ కౌంటర్ దగ్గరకు పరిగెత్తుకొంటూ వెళ్ళాడు సారధి. కాసేపట్లో తిరిగొచ్చి ''బ్రతికాం. గంటంబావు లేటుట....'' అన్నాడు.

''అష్టమి నాడు ప్రయాణం పెట్టుకొంటే ఇదిగో ఇట్లాగే అవుతాయి!'' అన్నాడు తాతయ్య.

''బండి ఏ ప్లాట్ ఫారం మీద కొస్తుంది?'' అనడిగాం అక్కడున్నటిసిని.

అతను కొంచంగా నవ్వాడు. రుమాలుతో మొహం తుడుచుకొని కాసేపు కప్పువంక చూస్తూ ఆలోచించి అన్నాడు.

''సాధారణంగా రోజూ అయితే ఆరో



నంబరు ప్లాట్‌ఫారంమీద కొస్తుంది. మరి ఇవాళేమో గంట లేటయిందాయె. సాధారణంగా గంటలేటుంటే ఏడో నంబరు ప్లాట్‌ఫాంమీద కొస్తుంది   కా ఏడో నంబరుమీద రోజూ ఈ టైముకి రావాల్సిన మద్రాస్ ఎక్స్‌ప్రెస్ వస్తున్నటైము కొస్తోంది అదేగాక హౌరా ఎక్స్‌ప్రెస్ ఆరు గంటలు లేటు. అదీ ఆరుమీదగ్గానీ. ఏడుమీదగ్గానీ—''

అతను ఎప్పటికి ముగిస్తాడో చూడ దలచుకోలేదు. సామాను కూలీల నెత్తికెక్కించి ఆరో నంబరు ప్లాట్‌ఫారం చేరుకున్నాం.

అక్కడే అసిస్టెంటు స్టేషన్ మాస్టరు ఆఫీసు ఉంది.

ఆయన కుర్చీలో కూర్చుని ఒకేసారి మూడు ఫోనుల్లో మాట్లాడుతున్నాడు. ఇంకా ఎనిమిది ఫోనులు ఫైరింజనుల్లా మ్రోగుతున్నాయి

''పూర్వం అష్టావధానం చేసేవారంటే ఇలాగే మరి!'' అన్నాడు తాతయ్య ఆ గొడవంతా చూస్తూ.

ఆ స్టేషన్ మాస్టరు మూడు ఫోనుల్లో మాట్లాడటం ముగించి మరో మూడు ఫోనులు అందుకున్నాడు ఎవ్వరు కల్పించుకోకుండా ఉంటే ఎన్ని రోజులయినా ఇలా మాట్లాడేలా కనిపించాడు.

నేను ముందుకి వెళ్ళి ''ఎక్స్‌క్యూజ్ మి సార్!'' అన్నాను గట్టిగా.

''యస్, ఏం కావాలి?'' అన్నాడు నా వంక చూస్తూ.

''ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ ఆరో నంబరు మీదకొస్తుం...''

నా మాట పూర్తికాకుండానే ఫోను లన్నీ ప్రక్కన పడవేసి-

''ఏమిటీ! ఆరో నంబరు మీద కొచ్చిందా?'' అంటూ హడావుడిగా బయటి కెళ్ళిపోయాడు.

''వస్తుందా?'' అని అడిగితే అలా పరిగెత్తాడేం?'' అన్నాడు సారధి.

''ఇప్పుడు ఆరో నంబరు మీద బండి కనబడకపోతే వచ్చి మనల్ని తిడతాడు. త్వరగా పద ఇక్కడ్నుంచి!'' అన్నాను.

సామానంతా ఓ చోట చేరేసి కూర్చున్నాము.

''ఇంతకూ బండి ఈ ప్లాట్‌ఫారం మీదకేనా వచ్చేది?'' అడిగాడు తాతయ్య.

''ఆ సంగతి ఇక్కడెవరికి తెలిదు!'' అన్నాడు సారధి.

''స్టేషన్ మాస్టరు చేతిలో రెండ్రూపాయలు పెట్టి ఈ ప్లాట్‌ఫారం మీదికే తీసుకోమనండి!'' అన్నాడాయన.

నేను నవ్వేశాను.

''నవ్వుతావేంరా? బ్రిటిష్‌వాళ్ళున్నప్పుడు అలానే జరిగేది!'' అన్నాడు.

ఈలోగా బండి రానే వచ్చింది. సారధి కూలీలతోపాటు తనూ కలిసిపోయి స్లీపరు కోచ్ దగ్గరకు పరుగెత్తి మా బెర్తు నంబర్లు చూసి వచ్చాడు కూలివాడు మా సామానంతా లోపలకు చేరవేశాడు. తీరా లోపల సామాను లెక్కవేస్తే ఒకటి తక్కువ కనిపించింది. అదేమిటో ఎవ్వరికీ గుర్తురాలేదు. మొత్తం సామానులు ఎనిమిది అని అందరికీ తెలుసు. పైగా గుర్తున్నవన్నీ అక్కడే వున్నాయి. మా ఆవిడా, సారధి భార్యా కూర్చుని వాళ్ళ పినతల్లి కూతురు పెళ్ళిలో ఓసారి ఇలాగే నగలపెట్టె పోగొట్టుకున్న సంగతిగురించి ముచ్చటించుకొంటున్నారు. సారధి పరుగెత్తుకెళ్ళి ప్లాట్‌ఫారమంతా వెతికివచ్చాడు. ఎక్కడా ఆ ఎనిమిదో వస్తువు కనిపించలేదు.


Surf
సూపర్ సర్ఫ్‌తో
ఒక్కసారి ఉతికితే ఏ ఇతర
ఉతికే పౌడర్‌కన్నా
ఎక్కువ తెల్లదనం ఇస్తుంది.
సూపర్ సర్ఫ్ అన్నిటికంటే
అతి తెల్లగా ఉతుకుతుంది
(మరే ఇతర తెలుపు చేసే పౌడర్‌నూ చేర్పక్కర్లేదు.)
హిందుస్తాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

"ఏం పోయింది సార్?" అడిగాడు లైసెన్స్‌కూలీ.

వాడికేం చెప్పాలో అర్థంకాలేదు.

"వీళ్ళు దొంగవెధవల్రా! ఆ లైసెన్స్‌కూలీయే కొట్టేసుంటాడది!" అన్నాడు తాతయ్య.

మా ఇద్దరకూ తాతయ్య మాట నిజమే ననిపించింది

"సామానంతా నువ్వే తెచ్చావుగా? మరది ఏమయిపోయినట్లు?" అని అడిగాడు సారధి కూలివాడివంక అనుమానంగా చూస్తూ.

"ఏమిటది?" అడిగాడు వాడు కోపంగా.

"ఏదొకటి! ఏదయితే నీకెందుకూ? అయినా నీకు తెలియకుండా ఉంటుందేమిటి?"

"నాతో పరాసికాలేమిటిసార్! త్వరగా కూలిడబ్బులు పడెయ్యండి!" అన్నాడు వాడు

"ఏమయినా సరే, వాడికి డబ్బులివ్వ దన్నాడు తాతయ్య కోపంగా

వాడు గట్టిగా నవ్వేశాడు.

"ఏం పోయిందో తెలీకుండా దొంగతనం అంటగడతారేమిటి? త్వరగా కూలి డబ్బులివ్వండి."

వాడితో పేచీ ఎందుకని డబ్బులిచ్చి వేశాడు

"బాబ్బాబు! కొట్టేస్తే కొట్టేశావుగని నీ. అదేమిటో చెప్పి పో. లేకపోతే ప్రయాణంలో నానా అవస్థలూ పడాలి!" ప్రతిమాలాడు సారధి.

ఈ లోగా ఇంజన్ కూత వేయనే వేసింది.

లోపల్నుంచీ సారధి వాళ్ళావిడ అరచింది

"ఇవిగో! ఇక్కడే ఉన్నాయండీ! వాటర్‌బాటిలూ, ధర్మాప్లాస్కూ-రెండూ బెర్తుపై నున్నాయి."


"అంటే అసలు సామాన్లు తొమ్మిదన్నమాట!" అంటూ సారధిగాడు నామీద గిరి..డ్డాడు నాకసలు ఆర్గనైజేషన్ తెలీదన్నాడు. ఇప్పటికీ ఇంకేదో తక్కువగా, వెలితిగా ఉందన్నాడు. నాకూ అలాగే అనిపించింది.

మళ్ళా అన్నీ ఓసారి పరీక్షించాము. అన్నీ ఉన్నాయి. తాతయ్యా. చుట్టలపెట్టీ కూడా ఉన్నాయి. ఇంజన్ మరోసారి కూతవేసింది

"డాడీ! టా టా!" అంటూ బయటి నుంచి చిన్నిగాడి గొంతు వినిపించింది.

ఉలిక్కిపడి బయటకు చూశాము. చిన్నిగాడు ప్లాట్‌ఫారం మీద నుంచుని కిటికీలోనుంచి మావంక చూస్తూ 'టా టా' చెబుతున్నాడు ఇద్దరం బయటకు దూకి వాడిని లోపలకు ఈడ్చుకొచ్చేసరికి బండి కదలనే కదిలింది వాడికి సారధిగాడు రెణ్ణెల్ల క్రితం నాలుగు రోజులపాటు ఛావగొట్టి

ఊరువెళ్ళే వాళ్ళకు 'టా టా' ఎలా చెప్పాలో నేర్పించాడు. అదే ప్రాక్టీస్ చేశాడు చిన్నిగాడు. ఒకే కంపార్ట్‌మెంట్‌లో మా అయిదుగురికి బెర్తులు దొరికినయి. ఆరోదాంట్లో ఓ లావుపాటి సర్దార్‌జీ పెద్దగడ్డం—చిన్న తలపాగాతో



పడుకొని ఉన్నాడు. బెడ్డింగులు విప్పి బెర్తులమీద పక్కలు వేసేసి పడుకొన్నాం ప్రక్క కాబిన్‌లోనుంచి ఆడాళ్లు బిగ్గరగా ఏదో విషయం గురించి ముచ్చటించుకొంటున్నారు. మాకు ఏ మాత్రం నిద్ర పట్టనీయకుండా జాగ్రత్త పడుతున్నారు. వాళ్ళ సంభాషణ మూలాన, వద్దనుకొన్నా మా చెవినిబడ్డ విషయాలివి:

1. సన్యాసిరావు అనే దౌర్భాగ్యుడి రెండో పెళ్లాంకి మూడోసారి నెలతప్పింది.

2. రౌడీ వేషాలేసే ప్లీడరు కూతురు కళ్ళజోడు వెధవతో సినిమాకు వెళ్ళింది.

3. లక్ష్మీకాంతం పిన్నిగారి రెండో కొడుకు సుబ్బారావు 'గెటౌట్' అన్నాడ్ట సారథిగాడికి ఒళ్ళుమండినట్లుంది—

"నోర్ముయ్!" అంటూ గట్టిగా అర

చాడు "వి(దపోతూంటే ఏమిటా వెధవ మోత చెవి ప్రక్కన బుద్ధి జ్ఞానం ఏదవ నక్కర్లా? రేప్రొద్దున్న కొనిస్తాలే బిస్కెట్లు పడుకో!' అంటూ తెలివిగా చిన్నిగాడి మీదకు మళ్ళించాడు

ఆ తరువాత మరి వాళ్ళ గొంతు విని పించలేదు కాని ఆ కేకకు వి(దపోతున్న చిన్నిగాడు లేచి "నాకేం! బిస్కట్లు ఇప్పుడే కొనిమ్మంటూ మారాం మొదలె ట్టాడు బండి వెళ్తోంటే చల్లనిగాలివీస్తుం డటంచేత హాయిగా వి(దపట్టేసింది

మెలకువ వచ్చేసరికి ఏడయిపోయింది అప్పటికే మా ఆడాళ్ళు లేచి రెండేళ్ళ క్రితం చింతపండు అరువుతీసుకుని తిరిగి ఇవ్వకుండా ఎగ్గొట్టేసిన లక్ష్మమ్మగారి గురించి విరసనగా మాట్లాడుకొంటు న్నారు

''మవ్వెవడివోయ్! వద్దంటావికి? నా యిష్టం! రాములారిని నా యిష్టం వచ్చి నట్లుప్రార్థించుకుంటాను! అంతే వినటం ఇష్టంలేకపోతే దిగిపో! అంటూ హటా త్తుగా తాతయ్య గొంతు గట్టిగా వినిపిం చింది

"తాతయ్యకి కొంచెం అభిప్రాయ భేదం వచ్చినట్లు - ఎవరితోనో!" అన్నాడు సారధి ఇద్దరం క్రిందకుదిగాం

సర్దార్జీ ఇతడు ఎదురూ బదురుగా కూర్చుని ఒకరినొకరు కోపంగా చూసు కుంటున్నారు

"ఏమయింది తాతయ్యా!" అనడి గాను

"నేను రామదాసు కీర్తనలు పాడు తుంటే ఈముండాకొడుకు వద్దంటాడేం''


సర్దార్జీ వచ్చిరాని తెలుగులో మాట్లా డాడు

''నాలుగున్నరకే మొదలెట్టాడండీ! స్లీపర్కోచ్లో అలా పాడగూడదంటే వినిపించుకోడేం?'' తాతయ్యకి సర్ది నచ్చ చెప్పాం "ఇతరుల నిద్ర- దాని మీద మనకుగల అధికారాలు" అనే విషయం మీద పావుగంట లెక్చరిచ్చాం. దాంతో సర్దార్జీ మాకు మంచి స్నేహితుడయి పోయాడు. విజయవాడలో సరుకు అమ్మి పోతూంటారట పంజాబుకి అందేత తెలుగు వచ్చునట బల్హార్షా దాటు తోండగా అందరం పులిహోర పెరు గన్నం ఆఖరుచేసేశాం మా బలవంతం మీద సర్దార్జీ మాకు అతిధయిపోయాడు "పులిహోర'' తిని ''బహూతచ్ఛాహై! కమాల్ కర్ దియే యార్!'' అన్నాడు

'బల్హార్షా అడవులని ఒకప్పుడు ఈ ప్రదేశమంతా పెద్ద అడివిరా!'' అన్నాడు తాతయ్య రైలు చెట్ల గుబుర్ల మధ్యనించి పోతుంటే

''టైమ్ పాసవడం కష్టం!'' అన్నాడు సారధి. తర్వాత ''మగాళ్ళకుమాత్రమే'' అని మార్చాడు

సర్దార్జీ నవ్వాడు




'ఓ జోక్ చెప్పనా!'' అనడిగాడు

"ఓ తప్పకుండా'' అంటూ ఇద్దరం ముందుకి జరిగాము.

ఓ స్టేషన్‌లో ఇద్దరు సర్దార్‌జీలు రైలెక్కారు.

మొదటి అతను రెండో అతన్ని అడిగాడు

''మీ రెక్కడికి వెళ్తున్నారు ''

''ఝూన్సీ.''

''అరె! మాదీ ఆ ఊరే! ఎక్కడుంటారు మీరు?

"సిప్రి బజార్‌లో!''

''అరె! నేనూ అక్కడే ఉంటాను! ఎన్నో వీధి మీది!'

'రెండో వీధి.''

''అరె మాదీ ఆ వీధే! అందులో మీ ఇల్లు ఎక్కడ?''

''ఏదో ఇల్లు!''

''అరె నేనూ ఆ యింట్లో నే ఉంటాను

వీళ్ళ సంభాషణ వింటూన్న ఓ పెద్ద మనిషి కోపంగా అన్నాడు.

''చూడండి! ఇద్దరూ ఒకే ఊళ్ళో, ఒకే బజార్లో, ఒకే వీధిలో ఒకే ఇంట్లో ఉండి కూడా ఒకరికొకరు తెలియదా?''

అందుకు సర్దార్జీకి కోపం వచ్చింది.

''మా ఇష్టం! మే మిద్దరం అన్నదమ్ములం టైమ్‌పాస్ చెయ్యడానికి మా ఇష్టమొచ్చినట్లు మాట్లాడు కొంటాం! మధ్యన నువ్వెవడవ్ అడగటానికి!

మాతోపాటు చుట్టుప్రక్కల ఉన్నాళ్ళు కూడా ఘొల్లున నవ్వేశారు.

ప్రొద్దు గూకతోందగా వార్ధా చేరు కొంది బండి.

"ఇక్కడే గాంధీగారు చాలా రోజులు గడిపిన సేవాగ్రాం ఆశ్రమం ఉంది" అన్నాడు తాతయ్య. మా బండి అప్పటికే రెండు గంటలు ఆలస్యంగా నడుస్తోందని తెల్పింది. ప్లాట్‌ఫాం మీదకు దిగి వాటర్ బాటిల్ నిండుగా నీళ్ళు తీసుకొన్నాము. 'సంత్రా' అంటూ కమలా పళ్ల అమ్మే వాళ్ళు ప్లాట్‌ఫాం అంతా తిరుగుతున్నారు. అక్కడినుంచి బండి కదిలిం తర్వాత ఒకతను వచ్చి భోజనాలు ఎవరెవరికి కావాలో వ్రాసుకొంటూ వెళ్ళాడు. మాకు రాత్రికి తినడానికేమీ మిగల్లేదు. అందు కని అందరికీ భోజనం ఆర్డర్ చేశాము. నాగపూర్‌లో బండి ఆగగానే భోజనం ప్లేట్లు మా ముందు పెట్టేశారు. నాలుగు చపాతీలు రెండు కప్పుల అన్నం ఉంది. తినబోతూండగా సర్దార్‌జీ తన ప్లేట్ చూసుకొని గట్టిగా కేకవేశాడు.

"ఎవ్వరూ తినకండి! పచ్చి మోసం! రూలు ప్రకారం ఒకో ప్లేట్లో ఆరు చపాతీలు ఉండాలి. ఈ రాస్కెల్స్ నాలుగే ఉంచారు!" అంటూ రిఫ్రెష్‌మెంట్ సర్వర్‌ని గట్టిగా పిలిచాడు.

"చూడు! ఈ వెధవ్వేషాలు నా దగ్గర కాదు. నేనూ రైల్వేవాణ్నే! తెల్సిందా. వెంటనే వెళ్ళి అందరికీ తలో రెండు చపాతీలు తీసుకురా! లేకపోతే నీ బాబు వచ్చినా డబ్బులివ్వం!" అన్నాడు కోపంగా.

వాడు గొణుక్కుంటూ వెళ్ళి అందరికీ తలో రెండు చపాతీలు తెచ్చివేశాడు. తిన్న తర్వాత సర్దార్‌జీ అన్నాడు.

"నేనూ రైల్వేవాణ్ణని దబాయిస్తే చాలా లాభం ఉంటుంది. లేపోతే వీళ్ళు మన మాటలు వినరు!"

రైలు నాగపూర్ వదిలిం తర్వాత బెర్తులు తెరచి అందరం పడకలు వేశాం. ఉదయం మెలకువ వచ్చేసరికి రైలు భోపాల్ చేరుతోంది. మా పెట్టెలో తెలుగు వాళ్ళుచాలామంది భోపాల్‌లో దిగిపోయారు ఇంచుమించుగా తెలుగు మాట్లాడే వాళ్ళం మేమొక్కరే మిగిలామను కొంటాను. స్టేషన్‌లో చిన్న చిన్న మట్టి పిడతల్లో 'టీ' ఇస్తున్నారు. నేనూ సారథి మొఖం కడక్కుండానే 'బెడ్ టీ' త్రాగాం. తాగిం తర్వాత పిడత అవతల పారేయడమే. ఈ పద్ధతి చాలా బాగుందనిపించింది ఎప్పటి కయినా ఆంధ్రాలో మేము హోటల్ పెడితే పిడతల్లో కాఫీ ఇచ్చే పద్ధతి ప్రవేశ పెట్టాలని నిర్ణయించుకొన్నాము ప్రొద్దున్న తొమ్మిది గంటలకు ఝాన్సీ చేరాల్సినబండి మధ్యాహ్నం ఒంటి గంటకు చేరింది. సామాన్లు కూలి వాడి నెత్తికెక్కించి వెయిటింగ్ రూం చేరుకొన్నాం. అది సెకండ్ క్లాస్ వెయిటింగ్ రూం అనీ, మేమక్కడ ఉండటానికి వీల్లేదనీ అర్థం

వచ్చేట్లుగా అటెండెంట్ హిందీలో గొణగ సాగాడు. సారధికి హిందీ వచ్చు.అందుకు సాక్ష్యం కూడా ఉంది. అది రాష్ట్ర పరీక్ష పాసయినట్లు ప్రచార సభవారి సర్టిఫికెట్. అంచేత వాడూ హిందీలోనే సమాధానం చెప్పాడు.

''మై రైల్వే—తుమ్ రైల్వే-జగడా క్యోం'' అన్నాడు సర్దార్‌జీ చెప్పిన మాటలు జ్ఞాపకం ఉంచుకొంటూ. వాడు వినిపించుకోలేదు ''ఛలో! బాహర్ చలే జావ్!'' అంటూ పట్టు బట్టాడు. సారధి గాడు మళ్ళీ పావుగంట సేపు మాట్లాడాడు. అందుకు అటండెంట్ కళ్ళు పెద్దవిచేసి ఇరవై నిమిషాలు హిందీలో సమాధానం చెప్పాడు. ఇదంతా వింటోన్న ఓ పెద్ద మనిషి వచ్చి మాతో ఇంగ్లీషు మాట్లాడాడు. ఉత్తరదేశపు ఇంగ్లీషు ఎలా వుంటుందో మాకు అప్పుడే మొదటి సారిగా అనుభవమయింది. చాలా సేపటి వరకు మేము అది హిందీయే అనుకొన్నాం. వాళ్ళు హిందీ అధికార భాష కావాలని ఎందుకు అల్లరి చేస్తారోఅప్పుడే అర్ధమయింది. ఇంతకూ అతను ఇంగ్లీషులో చెప్పిన వ్యాసం తాలూకూ అర్ధం ఏమిటంటే మేమలా అటెండెంట్‌తో పది హేను గంటలు భీషణ యుద్ధం చేసేబదులు ఓ పావలా ఇస్తే నోర్మూసుకు ఊరుకుంటాడని.

వెంటనే నేను జేబులోనుంచి అర్ధ రూపాయి తీసి వాడిచేతిలో పెట్టాను.వాడు పాతిక నమస్కారాలు చేశాడు. పది కొందుసార్లు ''బాబూజీ!'' అంటూ గౌరవంగా పలుకరించాడు. అందరం స్నానాలు ముగించాం.

ప్రక్కనే ఉన్న రిఫ్రెష్‌మెంట్స్‌లో భోజనాలుచేసి ఒక టెంపో మాట్లాడుకుని జాన్సీఫోర్ట్ చేరుకున్నాం. ఊరిమధ్యలో చాలా ఎత్తుగా ఉందా దుర్గం. ఇప్పుడది పూర్తిగా మన మిలటరీ అధీనంలోవుంది. బైట మమ్మల్ని ఆపి సోదాచేసి లోపలకు పంపించారు. అంతా శిధిలావస్థలో ఉంది. పైన్నుంచి చూస్తే ఊరంతా స్పష్టంగా కనిపిస్తోంది. ఓ ప్రక్కన పెద్ద బంగళా కట్టారు. ఇంగ్లీషువాళ్ళు ఉపయోగించిన


మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్సా
విలేపనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!
Bensons-2141 TEL

ఫిరంగి ఒకటి అక్కడ ఉంది! కోట వెనుకవేపు ఒకచోట ఒకబోర్డు పెట్టారు.

"ఈ ప్రదేశంనుంచి ఝాన్సీలక్ష్మీబాయి గుర్రంపై దూకి పారిపోయింది!'' అని దానిమీద వ్రాసింది.

అక్కడినించి క్రిందకు చూస్తే కళ్ళు తిరిగినయి. అగాథంలా వుంది.

"గుర్రంపై దూకిందంటే, గుర్రంతో సహా దూకిందా, లేక క్రింద గుర్రం ఉంటే దానిమీదకు ఆవిడ దూకిందా?'' అనడిగాడు సారధి.


ప్రక్కనున్న పెద్దమనిషిని మా అనుమానం తీర్చమని ఇంగ్లీషులో అడిగాం.

''నాకు తెలీదు'' అని హిందీలో చెప్పి మావంక చురచురచూసి వెళ్ళిపోయాడు.

''బ్రిటిష్‌వాళ్ళు వదిలినా వాళ్ళభాషను పట్టుకొని వ్రేలాడుతున్నారు సిగ్గులేక!'' అన్నాడు మరో అతను. సారధికి వళ్ళు మండింది. "మిస్టర్! ఒక్క నిమిషం!'' అంటూ అతనిదగ్గరకు నడిచాడు.

''వాళ్ళ దుస్తులు, వాళ్ళ హెయిర్ స్టయిలూ- వాళ్ళ ఆచారాలూ మాత్రం ఎందుకు అనుసరిస్తున్నారు మీరు? ఇంగ్లీషు సినిమాలెందుకు చూస్తున్నారు? ఇవన్నీ కావాలిగాని, భాష ఒక్కటీ చేదయిపోయిందా?'' అంటూ కడిగేసి తిరిగి వచ్చాడు. ఆ దుర్గం మాకు ఆశాభంగం కలిగించిందనే చెప్పాలి. స్టేషన్‌కి తిరిగి వస్తూంటే చాలామంది ఆడపిల్లలు సైకిళ్ళ మీద తిరుగుతూండటం కనిపించింది. ఇంకో తమాషా ఏమిటంటే మొగుడూ, పెళ్ళాం ఇద్దరు పిల్లలూ ఒకే సైకిలుమీద వెడుతున్నా పోలీసులు పట్టుకోవడంలేదు'' మన పోలీసుల్ని ఓసారి ఇక్కడికి పంపిస్తే వీళ్ళను చూసయినా బుద్ధితెచ్చుకుంటారేమో!" అన్నాడు సారధి. ఆ ఊళ్ళో మంచి హోటల్ ఒక్కటికూడా కనిపించలేదు. మా ఊళ్ళో గునపంగాడి హోటల్లోలాగా రోడ్డుమీదకే దుకాణాల్లా ఉన్నయ్యి. రోడ్డుకానుకునే పెద్ద కళాయిలు పొయ్యిమీద ఉన్నాయి. వాటిల్లో వేడి జిలేబి తయారుచేస్తున్నారు. ప్రక్కనే ఉన్న ఇంకా పెద్ద కళాయిల్లో పాలు కాగుతున్నాయి. రోడ్డుమీద దుమ్మంతా తప్పకుండా వాటిల్లో పడేట్లు వాళ్ల శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిసిపోతుందెవరికయినా. అయినాగాని అక్కడే నుంచుని చాలామంది చదువుకున్నవాళ్ళుకూడా ఆ జిలేబి, స్వీట్సు తిని, ఆ మురికి పాలు త్రాగేసి వెళ్ళిపోతున్నారు. వాళ్లేమయినా అనుకుంటారేమోనని, మేమూ అవే తిని, ఆ పాలు త్రాగేశాం. తాతయ్యా నవేమిరా నవేసి ముట్టుకోవన్నాడు. నిజంచెప్పొద్దూ దుమ్ముపడితే పడింది చాలా రుచిగా ఉన్నాయనిపించింది. ఆ మర్నాడుదయం పాసింజరులో బయల్దేరి రెండోరోజు ఉదయం

అలహాబాద్ చేరుకున్నాం. మామూలుగానే వెయిటింగ్ రూమ్‌లో స్నానాలు వగైరా ముగించి, స్టేషన్ బయటికొచ్చాం. స్టేషన్ ఎదురుగ్గా ఉన్న హోటల్ వాళ్ళు పోటీలుపడి గట్టిగా మమ్మల్ని రమ్మంటూ అరవటం మొదలు పెట్టారు. ఇక్కడా అంతే! అవి దుకాణాల్లా ఉన్నాయి. ఒక స్థలం చాల్లేదు. హోటలంతా మేమే ఆక్రమించేశాం. అందరికీ పూరీలు ఆర్డర్ చేశాం. అరగంట తర్వాత రెండు ప్లేట్లు తెచ్చి మా ముందుంచాడు వాడు. ఉన్నవి నాలుగే ప్లేట్లనీ, అంచేత ఆలస్యం అవుతుందనీ చెప్పి మరో రెండు ప్లేట్లలో కూడా తెచ్చాడు. నలుగురూ తింటేగాని



హోటల్‌వాడు పరుగెత్తుకుంటూ మాదగ్గర కొచ్చి దీనంగా బ్రతిమాలుతున్నాడు తన హోటలుకు రమ్మని. వాడిని చూస్తుంటే మా అందరికీ ఏడిచేద్దామన్నంత జాలి కలిగింది.

"పోనీలే, వీడిహోటలుకే పదండ్రా" అన్నాడు తాతయ్య. మా అందరికీ సరిగా మరో ఇద్దరు తింటానికి వీల్లేదు. ఈ విధంగా కప్పులు కూడా! ఎలాగయితేనేం కాఫీ టిఫెనూ ముగించేసరికి పదయిపోయిందక్కడే. అక్కడినుంచి త్రివేణి సంగమం చూడ్డానికి బయలుదేరాం. పురోహితులు కిటకిట లాడిపోతున్నారక్కడ. వాళ్ళని "పాండే" లనిపిలుస్తారు. మాట్లా

ఢితే మంత్రం చదువుతున్నారు. ఒడ్డున వాలా బోట్లున్నాయి. మనిషికి పది రూపాయలవుతుందన్నాడు బోటువాడు. మాకు అప్పటికే ఇలాంటి విషయాల్లో బాగా అనుభవంఅవడంమూలాన మనిషికి రెండు రూపాయలు చొప్పున బేరం కుదుర్చుకున్నాము మాతోపాటు తనూ రావాలనీ, లేకపోతే పైనున్న పెద్దలు విరుచుకు పడతారని చెప్పి, ఒక 'పాండే' తనూ బయల్దేరాడు. పడవ ఊగుతూ వెడుతుంటే మాకుభయం వేసింది. గంగానది సుడులు తిరుగుతూ ప్రవహిస్తోంది. మధ్యకు తీసుకెళ్ళాడు వాడు.

''అదిగో అటుచూడండి లేత ఎరుపు నీళ్ళు- అది జమున- మట్టిరంగు నీళ్ళు సరస్వతి- పచ్చరంగువి గంగానది.... అందరూ తలో అర్ధరూపాయి నదిలో పడేయండి పుణ్యం వస్తుంది!'' అన్నాడు బోటువాడు. అంటూండగానే ప్రళయం వచ్చినట్లు మంత్రాలు చదివేయసాగాడు పాండే.

''త్వరగా నా డబ్బివ్వండి'' అన్నాడు పడవవాడు.

''ఒడ్డుకివెళ్లాక ఇస్తాంకదా!''అన్నాడు సారధి హిందీలోనే.

''నీ భాష నా కర్థంకావటంలేదు. నా డబ్బు ఇవ్వకపోతే పడవ ఇక్కడినుంచి కదలదు!'' అంటూ వచ్చీరాని ఇంగ్లీషులో అన్నాడు వాడు.

''ఇచ్చేయ్‌రా! ఆ లంబాడీకొడుకుతో కజ్జాలెందుకు?'' అన్నాడు తాతయ్య భయంగా. అడ జనాభా ఆయన్ని సపోర్టు చేశారు.

సారథి వాడి పన్నెండు రూపాయలిచ్చేశాడు. ఆ డబ్బు తిరిగి సారథి మొఖాన్న విసిరికొట్టాడు వాడు.

"పాతిక రూపాయ లివ్వండి!'' అన్నాడు తాపీగా.

''అదేమిటి! మనిషికి రెండు రూపాయలని మాట్లాడుకొన్నాంగా?'' అడిగాడు సారథి కోపంగా.

"పన్నెండు రూపాయలు నది మధ్యకు రావడానికి. తిరిగి వెళ్ళడానికి మరో పన్నెండు ఇవ్వండి. లేపోతే దిగి పొండి త్వరగా!'' అన్నాడు వాడు.

"రాస్కెల్! అంతా మోసం! నిన్ను తంతాను'' అంటూ లేచి నుంచున్నాడు సారధి కోపంగా.

''ఎలా తంతా వోయ్ పడవ ఇక్కడే ముంచేస్తాను జాగ్రత్త!'' అన్నాడు వాడు ఏమాత్రం చలించకుండా.

''నది మధ్యలో పోట్లాట మంచిది కాదురా!'' అన్నాన్నేను కాసేపాలోచించి. వాడి చేతిలో పాతిక రూపాయలు భోరున ఏడుస్తూ పోశాము.

"మరి నా సంగతో?''అన్నాడు పాండే.

వాడి చేతితో రెండ్రూపాయాలు పడేశాము.

'పది' కావాలన్నాడు వాడు కోపంగా.

"నీ పిలక కత్తిరించేస్తాను!" అన్నాడు సారధి వాడిమీదకు పోతూ. వాడు బొడ్లోంచి ఓ చిన్న సైజు కత్తి తీశాడు ఆత్మరక్షణ కోసం.

"వాడి జోలికి పోకండి! ఓ పోటు పొడిచాడంటే మూడ్నెల్లు ఆస్పత్రిలో ఉండాలి. ఎందుకొచ్చింది?" అంటూ సారధి భార్య వాడిని వెనక్కు లాగేసింది ఆ ప్రదేశం నుంచి బయట పడేసరికి ఇంకా ఇలాంటి చాలా మోసాలకు గురయి పోయాం.

"ఇది పుణ్యక్షేత్రమన్న రాస్కెల్ ఎవడు! పాపాలు చుట్టుకొంటాయి!" అన్నాడు సారధి.

"అందాకా ఎందుకూ ఎక్కడలేని మోసాలూ-అవినీతి తిరుపతిలో లేవూ? ఒక్క స్వామి తప్పితే మిగతాదంతా మోసమే!" అన్నాను.

తాతయ్య వప్పుకొన్నాడు. ఇలాంటి వన్నీ అసలు ప్రభుత్వం మొత్తం తీసేసు కోవాలన్నాడు. 'ప్రైవేటు' అనేదే ఉండ కూడదన్నాడు.

మర్నాడు ప్రొద్దున్న ఎనిమిది గంట లకు బరోనీ చేరుకొన్నాం. అక్కడినుంచి మీటర్‌గేజ్ బండి.

"మనం నార్త్ బెంగాల్‌లోకి ప్రవే పిస్తున్నాం. ఇక్కడ తిండేమీ దొరకదని ఒకడు చెప్పాడు గదా! అంచేత ఫుల్‌గా టిఫిన్ తినేద్దాం!" అన్నాను. మద్రాస్ కాంటీన్ దగ్గరకెళ్ళి తలో రెండు వేడి మసాలా దోశెలు తిన్నాం. అయితే మేం అనుకొన్నదంతా నిజం కాలేదు. దోవలో తినుబండారాలు కనిపిస్తూనే వచ్చినయి.

పిలిగురి చేరుకొనేసరికి రాత్రి రెండ యింది.

'కాల్ సన్యాల్' ఇల్లి ఊళ్ళోనే ఉంది అన్నాడు సారధి.

పాట్ రియాట్

✻ టీచరు: షాజహాన్ దేశ భవిష్యత్తుకు ఏం చేశాడు?

మొ. విద్యార్థి: తాజ్ మహల్ కట్టించాడు.

రెం. విద్యార్థి: పాకిస్తాన్ విభజనకు కారకుడయ్యాడు.

మూ. విద్యార్థి: ఔరంగజేబును మహారాజును చేశాడు.

నా. విద్యార్థి: తాజ్‌మహల్ సందర్శించిన ప్రతివాళ్ళూ ప్రేమలో పడేట్లు చేసి, స్వంత సమాధులు కట్టుకునేందుకు పునాది వేశాడు.

"కాల్ సన్యాలంటే ఆ బెంగాలీ యాక్టరే గదా!" అంది వాళ్ళావిడ.

"తెలీపోతే నోర్మూసుక్కూచోవాలి గాని. అలాగే వాగేయకూడదమ్మా! తప్పు అతను నక్సలైట్ లీడర్. సంవత్సరం క్రితం పోలీసులకు దొరికిపోయాడు!"

అందరం ప్లాట్ఫాంకి ఓ మూల పక్కలు పరచి పడుకొన్నాం. తెల్లారుతూండగానే ఓ చిన్న హోటల్లో వేడివేడిగా చేస్తున్న జిలేబీలు తలో ప్లేటూ తీసుకున్నాం. అప్పటికప్పుడే సారధీ రెండు బెంగాలీ ముక్కలు నేర్చేసుకున్నాడు.

"సమోసాలు అవిశనూనెతో వండుతారని తాతయ్య తినలేదు. రెండుగంటల తర్వాత న్యూజల్పాయ్ గురినుంచి గుప్ గుప్మంటూ డార్జిలింగ్పోయే బండి వచ్చి ఆగింది. సరిగా మనిషంతెత్తున్నాయి పెట్టెలు, ఇంజనుకూడా అంతే ఓ చిన్న ఇనప్పెట్టెల గుండె. అందరం ఓ పెట్టెలో సర్దుకున్నాం. పచ్చని "టీ" ఎస్టేట్స్ మధ్యనుంచి పోతోంది బండి. దూరంగా హిమాలయపర్వతాలు స్పష్టంగా కనిపించసాగినయి. ఓ స్టేషనులో బండి ఆగిపోయింది. అక్కడ ఒక ఇంజన్కు మూడు పెట్టెలు తగిలించి రెండురైళ్ళుగ మార్చారు. మొదటి బండి కాస్త దూరం వెళ్లాక రెండోబండి దాని వెనకనే బయల్దేరింది. బండి అంత స్లోప్ ఎక్కుతుంటే చాలా తమాషాగా అనిపించింది. గంటయేసరికి రెండు పర్వతాలు చుట్టేశాయి. రైల్వేలైను అనుకోనే రోడ్డు. రోడ్డుమీద వచ్చే పోయే కార్లకి. రైల్లో కుర్రాళ్ళు కొంతమంది టాటా చెపుతున్నారు. మధ్యమధ్యలో బండి వెళుతుండగానే దిగి మళ్ళీవచ్చి అందుకుంటున్నారు. అంత నెమ్మదిగా వెళుతుంది బండి

ఓ చోట హటాత్తుగా మధ్యలో ఆగిపోయింది బండి. అందరూ ఏమయిందా అని దిగివెళ్ళారు చూడడానికి. నేనూ సారధికూడా వెళ్ళాం. రైల్వే లైనుమీద అడ్డంగా పెద్దపెద్ద కొండరాళ్ళు మట్టిపడి వున్నాయి. ఇద్దరు కూలివాళ్ల వాటిని చకచక తీసివేస్తున్నారు. పావుగంట తర్వాత తిరిగి బయలుదేరింది బండి. ఓ ప్రక్క బ్రహ్మాండమయిన అగాధం. మరో ప్రక్క ఎత్తయిన కొండలు. అక్కడక్కడా చెక్కతో కట్టిన ఇళ్లు— గిజురుమంటూ చెట్లు.... మధ్య మధ్య చిన్నచిన్న జలపాతాలు కనబడుతున్నాయి. "ఘూమ్" అనే ఊరు చేరుకొనేసరికి పన్నెండయిపోయింది. అది డార్జిలింగ్ కంటే చాలా ఎత్తయిన ప్రదేశం. అక్కడ ఫ్రై చేసిన గుడ్లు, చాపలూ. రైలు దగ్గిర అమ్ముతున్నారు. చాలా ఖరీదయిన తినుబండారాలుగా కనిపించియ్యవి. ఘూర్ఖాలు, నేపాలీలు ఎక్కువగా ఉన్నారక్కడ. చెక్కతో కట్టిన అందమయిన కాబిన్లలోంచి తెల్లని ఆడపిల్లలు- బొమ్మల్లాంటి చిన్నపిల్లలతో రైల్లో పోయే వారికి 'టాటా' చెప్పస్తున్నారు అంద

# పార్లే గ్లూకో-
# బిస్కట్లు
# ఎక్కువ రుచిగలవి-
# ఎక్కువ శక్తితో
# నిండినవి




everest/306h/PP Tel

**పిల్లలు పార్లే బిస్కట్లు తినాలి**
**పెరిగి ఆనందంతో వుండాలి**

భారతదేశంలో అత్యధికమైన అమ్మకం కలిగిన బిస్కట్లు పార్లే గ్లూకో

రికీ చిన్న కళ్ళు. వెడల్పాటి నుదురూ. పెద్ద ముఖం చూడ్డానికి తమాషాగా వున్నారు. కొంతమంది ఆడపిల్లలు. మన సినిమాల్లో హీరోయిన్లు దేనికీ పనికిరానంత అందంగా వున్నారు, స్టేషన్‌చుట్టూ మంచు పట్టేసింది క్రమంగా. కాసేపయిం తర్వాత తిరిగి బయల్దేరింది. అక్కడి నుంచి డార్జిలింగ్ కొంచెం పల్లంలో ఉంది అంతేత తేలిగ్గా పోతోంది బండి కాసేపట్లో డార్జిలింగ్ స్పష్టంగా కనిపించ సాగింది స్టేషన్‌బయట కొన్ని జీపులు, కార్లు ఆగి ఉన్నయ్యి ఒక జీపువాడు సామానంతా తన జీపులో వేశాడు మా అనుమతి లేకుండానే ఏదయినా ఒక లాడ్జింగ్‌కు తీసుకెళ్ళమని చెప్పాను వాడికి

"ఎంతిలో కావాలి?" అనడిగాడు అనుమానంగా

"అసలు ఇక్కడి రేట్లెలాఉన్నాయి?" అడిగాడు సారథి

"మంచి లాడ్జయితే రోజుకు గదికి యాభై రూపాయలు. రెండో రకం రోజుకి ఇరవై. మూడోరకం అంత బాగుండవులెండి- ఏడు రూపాయలనించి పదిరూపాయలవరకూ——"

అప్పటికప్పుడే సారథి లెక్కలు కట్టి మేము ఆరోగ్యంగా తిరిగి వెళ్ళాలంటే మూడోరకం లాడ్జిలే మంచివని నిర్ణయించాడు. జీపు అయిదు నిముషాల్లోపలే ఓ పెద్ద కాంపౌండ్‌లో ఆగింది. మమ్మల్ని చూడగానే మేడమీదనుంచి లాడ్జి ఓనరు మెట్లు దిగి పరుగెత్తుకుంటూ వచ్చాడు. మా అందరకూ మూడు రూములు తీసుకొన్నాం భోజనంతో సహా రోజుకి మనిషికి ఏడ్రూపాయలన్నాడు.

"అద్భుతం! చాలాచీప్!" అన్నాడు సారథి కాని వాడిచ్చిన గదులకీ, భోజనానికీ అదికూడా దండగేనని తర్వాత తేలింది రూములో రెండు మంచాలూ- గడ్డిపరుపులూ- లోపల ఐస్‌లా చల్లగా వచ్చే పంపు నీళ్ళు- మురికి రగ్గులూ వెగటు కలిగించాయి వీటికితోడు కర్ర లాగా బిగుసుకుపోయిన రొట్టెలూ- మేకుల్లాంటి అన్నం- రుచీ పచీ లేని కూరలూ రెండ్రోజులకు మించి అక్కడ ఉంటే బొందితో కైలాసం చేరుకోవచ్చనిపించింది అక్కడ కాఫీ- భోజనాలు చేసే టైమేమిటని హోటల్ వాడిని అడిగాము

"ప్రొద్దున్నే ఆరింటినుంచి పదివరకూ టిఫిన్- పదింటినుంచి రెండింటివరకూ భోజనం- మూడింటినుంచీ సాయంత్రం అయిదింటివరకూ 'టీ'- ఏడింటినుంచీ సాయంత్రం తొమ్మిదింటి వరకూ భోజనం" అన్నాడు వాడు.

"మరి ఊరు చూసేదెప్పుడు?" అన్నాడు తాతయ్య అనుమానంగా.

"చూడకపోయినా ఫర్లేదు. కొంతమంది వీటితో టైం చాలక చూడకుం

డానే వెళ్ళిపోతూంటాడు!'' అన్నాడు వాడు నవ్వుతూ

తాతయ్యని చిన్నిగాడిసీ నిద్రపుచ్చేసి మేము సరాగా ఊళ్ళోకి బయలుదేరాం. అక్కడ ఏ వస్తువు చూసినా ధర ఆకాశాన్నంటుతోంది కొంటిమడిగాం ఓ షాపు వాడిని,

''ఇక్కడికొచ్చేవాళ్ళందరూ సాధారణంగా ధనవంతులు. పైగా ఫారిన్ టూరిస్టులుకూడా వస్తూంటారు.... ఇంతకూ మీరు మద్రాసీలా?'' అనడిగాడు ఒకతను.

''కాదు. ఆంధ్రాస్!'' అన్నాము గొప్పగా.

''వాళ్ళెవరు? మందేశమేనా?'' అనడిగాడు ఆశ్చర్యంగా.

వాడి మీదపడి పీకేద్దామన్నంత కోపం వచ్చింది గానీ కాసేపటికి అది వాడిమీద జాలిగా మారిపోయింది. ఎందుకంటే ఆంధ్రులనే ఓ జాతి మనదేశంలో ఉందన్న సంగతి ఉత్తరదేశం వాళ్ళెవరకూ తెలీదు. సంగతి చెప్పాక ఆ షాపు వాడికి చాలా సంతోషం కలిగింది. చేయిచాపి కరచాలనం చేశాడు.

''ఆంధ్రులు మీ నలుగురేనా? ఇంకెవరయినా ఉన్నారా?'' అనడిగాడు, ఇంకా బోలెడు మందున్నారని చెప్పాము. మొత్తం నాలుగు కోట్లు అందామనుకొని, ఇక అట్టే మాట్లాడితే పరువు పోయేట్లుందని అక్కడి నుంచి బయటపడ్డాం గార్డెన్‌కు వెళ్ళి తిరిగి చూడసాగాము. అప్పటికే చలి బాగా ఎక్కువయింది.

''ఇన్నాళ్ళకు కుదిరింది. మన హనీమూన్!'' అన్నాను మా ఆవిడతో.

ఆవిడ క్రొత్త పెళ్ళికూతురిలా సిగ్గుపడింది.

మా ప్రక్కనే ఢాంమ్మంటూ ప్రేలిన శబ్దం విని ఇద్దరం ఉలిక్కిపడ్డాం.

మాకొక్కద్ది దూరంలో కుక్క అరుస్తూ క్రిందకు ఒరిగిపోయింది.

భయంగా చుట్టూ చూశాం.

''అదిక్కడ మామూలే! కుక్కల్ని చంపేయడానికి వాళ్ళకు లైసెన్స్ ఉంది. చంపిన కుక్కకల్లా డబ్బుకూడా ముడుతుంది....'' అన్నాడు ఓ పెద్ద మనిషి ఇంగ్లీషులో.

ఈలోగా సారథి వాళ్ళు మావద్దకొచ్చారు. అందరం కాసేపు తిరిగి లాడ్జికి చేరుకొన్నాం. ఆ రాత్రి చలికి ఎవ్వరికీ నిద్రపట్ట లేదు. ఒక్కొక్కరూ రెండు రగ్గులు కప్పుకొన్నా బట్టల్లేకుండా ఐస్ మీద పడుకొన్నట్లుంది. మర్నాడు పదింటవరకూ ప్రక్కల మీదనుంచి లేవలేకపోయాం. మధ్యాహ్నం ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన టెన్సింగ్‌ని చూద్దామని కెళ్ళాం. ఆయన అక్కడే ఒక మౌంటెనీరింగ్ ఇనిస్టిట్యూట్ నడుపుతున్నారు.

నాలుగు సార్లు షేక్‌హాండిచ్చి పావు గంట సేపు ఇంగ్లీషులో మాట్లాడాము. బయటి కొచ్చాక సారధి తనకూ్కడా ఆ ఇన్‌స్టిట్యూట్‌లో చేరి అక్కడే ఉండి పోవాలనుందన్నాడు. కానీ వాళ్ళువిడవ్వ కోలేదు.

"ఇంటి దగ్గర పన్లన్నీ ఎవరు చూస్తాడు మీ తాత?" అంటూ కసురుకొంది. ఆ సాయంత్రం కూడా ఆరింటి నుంచే విపరీతమయిన చలి మొదలయింది కిటికీలో నుంచి కాంచనగంగ పర్వతం మసగ్గా కన్పించసాగింది. ఎనిమిదింటికీ భోజనాలు ముగించి రగ్గులు కప్పుకొని పడుకొన్నాం పెద్ద హోటళ్ళల్లో ప్రతి రూములోనూ హీటర్స్ ఉంటాయట. వేణ్ణీళ్లపైపులుంటయ్యట మాకు అలాంటి హోటళ్ళకు వెళ్ళలేక పోయినందుకు మా మీదే కోపం వచ్చింది. తెల్లారుజామున మూడు గంటలకు హోటల్ బయట జీపు హారన్ వినిపించింది. ఆ రోజు "టైగర్ హిల్స్" చూడ్డానికి వెళ్ళాలని నిర్ణయించుకొన్నాం. తాతయ్య చిన్నిగాడూ ఆ చలిలో రావటం కష్టమని మేం నలుగురం జీపులో బయల్దేరాం అక్కడికి చేరే సరికి నాలుగవుతోంది. అప్పటికే ప్రదేశమంతా ఎర్రని రంగు అలుముకొంది. ఉండుండి అన్ని శిఖరాలూ రంగులు మారుతున్నాయి.

సరిగ్గా నాలుగూ నలభై కల్లా సూర్యుడు ఉదయం చేసాడు చూడ్డానికొచ్చిన కొంత మంది మంత్రాలు చదువుతూ నమస్కారాలు చేశారు. తిరిగి వచ్చేటప్పుడుదోవలో పందుల 'జూ' చూశాము. చాలా పందులకి ఇంగ్లీష్ యాక్టర్ల పేర్లు పెట్టారు.

"పొలిటీషియన్ల పేర్లు పెడితే బావుండేది!" అన్నాడు సారధి.

తిరిగి లాడ్జి చేరుకొనేసరికి. తెల్లారి తొమ్మిదయి పోయింది,


మధ్యాహ్నం ఓసారి మార్కెట్ అంతా తిరిగి నేపాలీ టోపీలు కొనుక్కొన్నాము. దిగేప్పుడు సర్దాగా కార్లో ప్రయాణం చేద్దామనిపించింది. ఓ టాక్సీ మాట్లాడుకొని పిలిగురి బయల్దేరాం. పిలిగురి చేరుకొనే సరికి సాయంత్రం అయిదవుతోంది. అక్కడ మామూలు వాతావరణం—చెమటలు క్రక్కుతూ ఎండ—ప్రజలు—స్వంత ఊరు చేరుకొన్నట్లనిపించింది. ఊరంతా మావోవినాదాలు బెంగాలీలో వ్రాసి ఉన్నాయి. ఓ చోట ఇంగ్లీషులో "రెడ్ సెల్యూట్ టూ శ్రీకాకుళం" అని వ్రాసి ఉంది. అది మంచో, చెడో మాకు తెలీదు. కాని మా ఆంధ్రదేశంలోని ఓ ఊరి పేరు హిమాలయపర్వతాల దగ్గర గోడల మీద కనపటం బాగుందనిపించింది.

"ఆ లెక్క కొస్తే మన రాష్ట్ర రాజధానిలో అన్ని గోడల మీదా వ్రాసిన వినాదాలు చూసి కూడా మనం గర్వపడాలి?" అన్నాడు సారధి.

స్టేషన్ చేరుకొని అందరం రైలు

కోసం ఎదురు చూడసాగాము. సారధి భార్య మా ఆవిడతో అంటోంది.

"ఇది హనీమూనా? ఎవరయినా వింటే నవ్వుతారు. ప్రతిఖర్చుకీ మొహం చూసుకొని, కాఫీకోసం బేరాలూ....పోట్లాటలూ సాగించి—తీరా డార్జిలింగ్‌లో ముష్టి



హోటల్లో దిగి—చలికిచచ్చి—నిద్రలులేక ఎవరో తరుము కొచ్చినట్లు రెండ్రోజుల్లో తిరుగు ప్రయాణం పెట్టుకొని—ఒక సుఖమా? ఛ! ఇంకెప్పుడూ ఇల్లు కదలగూడదు...."

కాసేపటి వరకూ ఎవ్వరూ ఏమీ మాట్లాడలేదు.

"అదన్న మాట కూడా నిజమేరా!" అన్నాడు సారధి కాసేపు ఆలోచించి.

"మన పిచ్చిగాకపోతే మనలాంటి సగటు మనుషలకి మనదేశంలో హనీమూన్లేమిట్రా? డబ్బు ఖర్చవుతోంటే లోపల ఒకటే భయం. బాధ. ఈడబ్బిలా వృధా చెయ్యకుండా ఉంటే మనకేదయినా అవసరానికి ఆదుకొనేదేమో అన్న బెంగ. తాతయ్య మనవెంబడి లేకపోతే ఏమయే వాళ్ళమూ అన్న దిగులు...."

వాడి మాటలు వింటూంటే నాకూ దిగులు పట్టుకొంది.

"నిజంగా మేము డబ్బు వృధా చేశామా?" దూరంగా ఏదో రైలు కూత వేసుకొంటూ వస్తోంది. ప్రయాణీకులందరూ హడావుడిగా లేచినుంచున్నారు

—:అయిపోయింది:—